విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 02 సెప్టెంబర్ 2025 8 పేజీలు

పత్తి రైతుకు తీవ్ర నష్టం

దిగుమతులపై సుంకాలు పునరుద్ధరించాలి : పి. జమలయ్య

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం దుర్మాగమని, వెంటనే దిగుమతి సుంకాన్ని పునద్దరించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న అఖిల భారత కిసాన్ సభ కోర్కెల దినోత్సవం సందర్భంగా విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో రైతుసంఘం జెండాను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపై దిగుమతి సుంకాలు తగ్గింపు వలన దేశీయంగా పత్తి పండించే రైతులకు తీవ్ర నష్టమన్నారు. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశ నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులపై 50శాతం సుంకాలను విధించడం వలన దేశంలోనే రొయ్య రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుందని, రొయ్యలు ఎగుమతులు ఆగిపోవడంతో ధరల పతనమై రొయ్యలు రైతులు వీధిన పడ్డారన్నారు. మూడు నెలల క్రింతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ముడి ఆయిల్‌పై 27.5% నుంచి 15 శాతానికి దిగుమతి సుంకం తగ్గించడం వలన దేశంలోని ఆయిల్ పామ్ రైతులకు తీవ్ర నష్ట వాటిల్లిందన్నారు.ఈ విధంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో భారతదేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారని ధ్వజమెత్తారు. మోదీ 11 సంవత్సరాల పరిపాలన కాలంలో 1,50,000 మందిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మోదీ- ట్రంప్ విధానాల వల్ల మరింత వ్యవసాయం సంక్షోభంలో కూరుకు పోతుందన్నారు. ఇప్పటికైనా కేంద్రం పత్తిపై దిగుమతి సుంకాన్ని తిరిగి పునరుద్ధరించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం సమగ్ర ఉత్పత్తి వ్యయానికి (సి2ం50) 50శాతం అదనంగా కలిపి క్వింటాపత్తికి రూ.10075లు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. భారత ఎగుమతులుపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలను రద్దు చేయాలని తద్వారా రైతాంగానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఒక పర్యాయం రైతుల, కౌలురైతుల పంట రుణాలు మాఫీ చేయాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులతో పాటు పంట హామీపై స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరరావు, కౌలురైతుల సంఘం నాయకులు బత్తుల సత్యనారాయణ, జి.దేవరాజు, బి రాయప్ప,పి.ఐలయ్య, యన్. నాగరాజు, అంగిరేకులు భాస్కర్‌రావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ఉదాసీనతను ఉపేక్షించను

■ నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటే ■ నూతన ఒరవడికి కలెక్టర్ శ్రీకారం

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, సమస్య పరిష్కారంలో ఉదాసీనతను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు తప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదని తప్పనిసరిగా సమస్యకు సరైన విధంగా పరిష్కారం -మిగతా 2 లో ...

కంప్యూటర్ యుగానికి చంద్రబాబు శ్రీకారం : ఎంపీ

విశాలాంధ్ర-విజయవాడ: సీఎం నారా చంద్రబాబు నాయుడు మొట్ట మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి ముప్పయి ఏళు పూర్తైన సందర్బంగా మంగళగిరి టిడిపి ప్రధాన కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ తెలుగు దేశం పార్టీ నేతలు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య , మాజీ ఎమ్మెల్సీ టిడిపి కేంద్ర కార్యాలయం కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ బుచ్చి రాంప్రసాద్ , ఏపీ లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మణిక్యరావులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేశినేని మాట్లాడుతూ పోరాట యోధుడు, ఆర్థిక సంస్కరణల శిల్పి అంటూ చంద్రబాబును కొనియాడారు. 'ముప్పై ఏళ్ల క్రితం ముఖ్యమంత్రి పదవిలోకి అడుగుపెట్టి దేశ ఆర్థిక దిశనే మార్చేశారు అనడం అతిశయోక్తి కాదు. కంప్యూటర్ యుగానికి శ్రీకారం చుట్టి, ఐటీ విప్లవానికి నాంది పలికారు. ఒకప్పుడు కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఎగతాళి చేసినవారు, నేడుఅదే కంప్యూటర్ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిందని అంగీకరిస్తున్నారన్నారు.

గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో ప్రధాన మంత్రి అవాస్‌యోజన పథకం ద్వారా నిర్దేశించిన11,049 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి సెప్టెంబరు 15న లబ్ధిదారులు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ మిని సమావేశ మందిరం నుంచి కలెక్టర్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజతో కలసి హౌసింగ్, డిస్ట్రిక్ వాటర్‌ప్లాన్, గ్రామ, వార్డు సచివాలయం, ఉపాధి హామీ పథకం, స్వామిత్వ, అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సెప్టెంబరు 15న 3 లక్షల ఇళ్లు ఒకేసారి గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించారని, దీనిలో జిల్లాకు 11,049 ఇళ్లు లక్ష్యం నిర్దేశించారన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటికే దాదాపు 7,000 ఇళ్ళు పూర్తి అయ్యాయని, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ అత్యధిక ప్రాధన్యత ఇచ్చి ఇళ్ళ నిర్మాణాల పెండింగ్ పనులు పూర్తి అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు,



ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన ఇళ్ళలో లబ్ధిదారులు నివసించేలా అవగాహన కల్పించాలన్నారు. లే అవుట్లలో అవసరమైన మౌలిక సౌకర్యాలపై ప్రతిపాదనలు అందించాలన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన 2.0 పథకం ద్వారా ఇళ్ళు నిర్మించుకోవటానికి ఆసక్తి ఉన్న వారి నుంచి ధరఖాస్తులు స్వీకరించాలన్నారు. భూగర్భ జలాల పెంపుదలకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం విలేజ్ వాటర్ యాక్షన్ ప్లాన్ ను అందించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులను ఈటీపీఎస్‌లో ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాల మేరకు నమోదు చేయాల న్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు సంబంధించి కౌసలం సర్వే ను పూర్తి చేయాలని, వాట్సప్ గవర్నస్ పై ప్రజలకు అవగాహన కోసం ర్యాలీలు నిర్వహిం చాలన్నారు. స్మార్ట్ రైస్ -మిగతా 2 లో ...

అర్జీలు పరిష్కరించాలి 2

కట్లేరు వంతెనకు విముక్తి ఎప్పటికో : కృష్ణయ్య 4

ఉచిత బస్సులతో మహిళలకు ఆర్థిక చేయూత 8

ఉదాసీనతను ఉపేక్షించను (మొదటిపేజీ తరువాయి)

చూపాల్సిందేనని స్పష్టం చేశారు. మీ నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించలేనంత సమయం లేదా? రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించినట్లు ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేశానని ఇకపై ఉపేక్షించనని, మీ తీరు మారకుంటే నా తీరు మార్చుకుంటానని కలెక్టర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

కొత్త ఒరవడికి శ్రీకారం..

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ లక్ష్మీశ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు..ఈ కార్యక్రమంలో మొత్తం 92 అర్జీలు స్వీకరించగా, అర్జీలను నమోదు చేసుకొని ముందుగా సమస్యకు సంబంధించిన జిల్లా అధికారిని కలిసే విధంగా ఆయన చర్యలు తీసుకున్నారు. అర్జీదారుని సమస్యపై సంబంధిత జిల్లా అధికారి అర్జీదారుడుకు ఎదురైన సమస్యకు గల మూల కారణం తెలుసుకుని సమస్య పరిష్కారం కొరకు ఇంతకు ముందు గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినదీ లేనిదీ తెలుసుకోవడంతో పాటు సమస్య పరిష్కరించేందుకు కిందిస్థాయి అధికారులు చూపిన అలసత్వం లేదా ఇబ్బందులకు గురి చేయడం వంటి విషయాలను పరిశీలించి సమస్య పరిష్కారం ఏ స్థాయిలో చేయవలసి ఉన్నదో క్షుణ్ణంగా పరిశీలించి ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలను అర్జీలో నమోదు చేసి చర్యల నిమిత్తం అర్జీదారుడు జిల్లా కలెక్టర్‌ను కలిసే విధంగా పీజీఆర్ఎస్‌లో మార్పులు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిద్ధం చేయాలి : కలెక్టర్ (మొదటిపేజీ తరువాయి)

కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటటం, అవెన్యూ ప్లాంటేషన్, ఫౌదర్ ప్లాంటేషన్, పశువుల పాకలు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. స్వామిత్వ ద్వారా గ్రామాల్లో జరుగుతున్న సర్వే పనులను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ, డీఆర్డీఏ పీడీ టీవీ విజయలక్ష్మీ, హౌసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడీ శంకర్, డీపీఓ సాయికుమార్, భూగర్భజలవనరుల శాఖ ఉపసంచాలకులు వందనం తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ డీకె.బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహీద్, డీఆర్ఓ కె. చంద్రశేఖరరావు, అదనపు ఎస్పీ సత్య నారాయణ, మెప్మాపీడీ సాయిబాబు, కేఆర్ ఆర్ఎస్సీ శ్రీదేవి, ఆర్డీఓ స్వాతి స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఏవిధంగా పరిష్కరించాలనే దానిమీద ఇదివరకే వివరించడం జరిగిందని, ప్రతి జిల్లా అధికారి క్షేత్రస్థాయిలో సిబ్బందికి శిక్షణనిచ్చి ధ్రువీకరణ పత్రం పంపాలని సూచించినా కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాద న్నారు. ప్రజలు ప్రయోజనం పొందకపోయినా పొందినట్లు చూపడం సరికాదన్నారు. మీకోసం సమావేశానికి సిపిడిసిఎల్ ఎస్ఈ గైర్హాజరవ్వడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల మండలస్థాయి, క్షేత్రస్థాయి అధికారులు మీకోసం కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని, రాకుంటే వారి వివరాలు వచ్చే వారం నుండి సమీక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 10మంది ఉద్యోగులకు మించి పనిచేస్తుంటే అక్కడ తప్పనిసరిగా మహిళల వేదింపు నివారణ చట్టం కింద అంతర్గత కమిటీ ఏర్పాటు చేయాలని, జిల్లాలో 27 ప్రభుత్వ శాఖల్లో వెంటనే వారి కార్యాలయాల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో పరిశ్రమలు, ప్రైవేటు సంస్థల్లో ఇదే విధంగా అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ప్రజల నుంచి అందే మీకోసం అర్జీలను పరిష్కరిస్తేనే పరిష్కారం అయినట్లుగా ఆన్లైన్‌లో చూపాలని లేనిపక్షంలో అలా చూపరాదని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులను పిలిపించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మొత్తం 139 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 31న పదవీ విరమణ చేసిన డిఎంహెచ్ఓ డా. శర్మిష్ట తన పదవికాలంలో అందించిన వైద్య సేవలను గుర్తు చేస్తూ జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా అధికారులు శాలువలతో సత్కరించారు.

పెన్షన్ల పంపిణీ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెడన : పెడన మండలం నందమూరు గ్రామంలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం ఉదయం పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యేపింఛన్ నగదును వారికి అందజేశారు. లబ్ధిదారులతో, పాటు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని చౌకదారు దుకాణం వద్ద రేషన్ పొందే వారికి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహారావు, పెడన జడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్, మండల టిడిపి కార్యదర్శి సీరం. ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి జానకి, రెవెన్యూ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

అందుబాటులో ఎరువులు : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో ఖరీఫ్ బి 2025 సీజన్ అవసరాలకు ప్రస్తుతం 21,167 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నా యని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీజన్ లో ఇప్పటివరకు 48,158 మెట్రిక్ టన్నులు ఎరు వులు రైతులకు సరఫరా చేయటం జరిగిందని.. సోమవారం నాటికి సాధారణ విస్తీర్ణంలో 91 శాతం (94,931 హె. కు 86,492 హె.ల్లో) పంటలు సాగు చేయటం జరిగిందన్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 2 వరకు జిల్లాకు మరో 1,500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయటం జరుగుతుందని అదేవిధంగా సెప్టెంబర్ 7వ తేదీలోగా ఇంకా 2,750 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తీసుకు రావటం జరుగుతుందన్నారు. కావున రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలి పారు. ఎక్కువ ధరలకు ఎరువులను కొనుగోలు చేయవద్దని, ఏ దుకాణం వారైనా ఎక్కువ ధర డిమాండ్ చేసినట్లయితే కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9154970454 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు.

రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారంపై ఖండన

విశాలాంధ్ర-విజయవాడ: ఓట్లు చోరీ చేసి అడ్డదారిలో అధికారం వెలగబెడుతున్న బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేయడాన్ని నగర కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నగరంలో చేపట్టింది. నగర పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి గురునాథం, ఏఐసీసీ సభ్యులు మీసాల రాజేశ్వరరావు మాట్లాడుతూ తమ నాయకుడికి రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణను చూసి బీజేపీ తట్టుకోలేక తప్పుడు కేసులు పెడుతూ ఎలాగైనా సరే ప్రభుత్వాన్ని నిలదొక్కుకోవాలని చూస్తున్నారన్నారు. ఏపీసీసీ జనరల్ సెక్రటరీ ఎస్ ఏ అన్సారి, ఏపీసీసీ మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ , హెచ్ ఎస్ బేగ్, లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ కందెల వరప్రసాదరావు, ఏపీసీసీ జనరల్ సెక్రటరీ గంగిశెట్టి ఉమాశంకర్, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు నేలపాటి సుభాష్ , దమ్ము రాజు, పార్టీ నాయకులు ఇమ్రాన్ , షేక్ బాజీ, ఆర్ గోపికృష్ణ , బి మీరా వలి, ఖాదర్, చిన్నా రాజేష్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర ఆర్థిక నష్టం కలిగించే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేంతవరకు సిపిఎస్ ఉద్యోగులు చేస్తున్న ప్రతి ఆందోళన కార్యక్రమానికి ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఓ పి ఎస్ విధానం అమలు చేయాలంటూ సి పి ఎస్ ఉద్యోగులు తలపెట్టిన చలో విజయవాడ పేరుతో సోమవారం గాంధీనగర్ లోని ధర్నా చౌక్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం 2004 నుంచి అమలు చేస్తున్న కొత్త పెన్షన్ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు జరిగే నష్టాన్ని నివారించేందుకు కొత్త పెన్షన్ విధానాన్ని సమీక్షించి మరింత మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామని ప్రస్తుత కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై సిపిఎస్‌ను రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే ఓపిఎస్‌ను పునరుద్ధరించాయి. ఆ రాష్ట్రాల ఉద్యోగులు పొందుతున్న భద్రత మాకు కూడా రావాలి. ప్రభుత్వం ఈ అంశంపై సానుకూలంగా ఆలోచించాలన్నారు. లేకపోతే ఉద్యమాలు మరింత ముమ్మరం అవుతాయన్నారు.సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొండ సతీష్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిపిఎస్ ఉద్యోగులకు అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పి మోసం చేయడం జరిగిందన్నారు. ఈ మోసాన్ని ఎండగడుతూ అప్పటి ప్రతిపక్ష నాయకులైన ఇప్పటి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు,పవన్

కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే సిపిఎస్ ఉద్యోగులను పిలిపించి వారితో చర్చించి వారికి ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానాన్ని ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదే అంశాన్ని వారి ఉమ్మడి మేనిఫెస్టోలో కూడా పెట్టారన్నారు.కానీ ఇప్పటికి 18 నెలలు పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుండి చర్చల కొరకు ఎటువంటి ప్రతిపాదన చేయలేదు. ఎన్నికల హామీలు నీటి మూటలువలే మారిపోతున్నాయన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా సిపిఎస్ ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తూ వారి భవిష్యత్తు జీవితాన్ని అంధకారంలోకి తోసే ప్రయత్నాలే చేస్తున్నాయి తప్ప సిటీ ఉద్యోగులను ఆదుకోవడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రధాన కార్యదర్శి చింతగుంట్ల దాసు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాయిలు చెల్లించలేదన్నారు. తక్షణమే వాటిని సిపిఎస్ ఉద్యోగుల అకౌంట్లకు జమ చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)లో ఉద్యోగికి జీవితకాలం ఖచ్చితమైన పెన్షన్ లభిస్తుంది. కానీ కొత్త విధానం (ఎన్పిఎస్)లో అది లేదు. ఉద్యోగి ఎంత కష్టపడినా, చివరికి మార్కెట్ పరిస్థితులమీదే అతని వృద్ధాప్యం ఆధారపడి వుంటుందని, ఇది ఒక రకంగా అన్యాయ మన్నారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసిస్టెంట్ సెక్రెటరీ జనరల్ డి. వి. రమణ, పిడిఎఫ్ ఎమ్ ఎల్ సి బుర్ర గోపి మూర్తి,ఏపిటిఎఫ్ నాయకులు పాండురంగ శర్మ, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు హృదయ రాజు,యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, పార్థసారథి,ఎస్‌టీయు అధ్యకులు సాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంరక్షణ కేంద్రాలు
అనుమతులు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ సోమవారం బాలల సంరక్షణ సంస్థలకు జిల్లా స్థాయి ఆమోద కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ పర్హిన్ జాహిద్ కలిసి జిల్లాలోని పిల్లల సంరక్షణ కేంద్రాల స్థితిగతులపై చర్చించి అర్హత గల సంరక్షణ కేంద్రాలకు అనుమతులు మంజూరు చేశారు. జిల్లాలో సంరక్షణ కేంద్రాల నిర్వహణకు మొత్తం 36 మంది దరఖాస్తు చేసుకోగా 23 కేంద్రాలకు ఆమోదం ఇస్తున్నట్లు కమిటీ నిర్ణయించింది. 23 కేంద్రాల్లో 2 ప్రభుత్వ సంరక్షణ కేంద్రాలు, 21 ప్రభుత్వేతర సంస్థలకు కమిటీ అనుమతులు మంజూరు చేసింది. జిల్లాలోని వివిధ సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న 15 మంది అనాథ పిల్లలకు ప్రభుత్వ జీఒ నెంబర్ 47 ప్రకారం జిల్లా కలెక్టర్‌కి అనాథ ధృవీకరణ పత్రాలు అందించారు. వారికి విశ్వవిద్యాలయం స్థాయి చదువుల వరకు విద్యలో మూడు శాతం అదనపు రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని పిల్లలకు కలెక్టర్ వివరించారు. వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ కష్టపడి బాగా చదువుకోవాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని అభిలషించారు. అనంతరం పి4 కార్యక్రమ ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ తన చాంబర్‌కు పిలిపించి బంగారు కుటుంబాలను తయారు చేయడంలో ఇటువంటి అనాథ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మార్గదర్శ కులు ఎంపిక చేయడం పి-4 ముఖ్య ఉద్దేశ్యం నెరవేరుతుందని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యన్నారాయణ, ఐసిడిఎస్‌పిడి రాణి, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ సత్యవతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కే. సువార్త, సామాజిక కార్యకర్త అన్నామణి, జిల్లాల బాలల సంరక్షణ అధికారి మధుబాబు, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ADI LAKSHMI KALLEPALLI and KALLEPALLI LAKSHMI both names are same person (Old Name), W/O. VENKATA RAMANA, Passport No. B232777, D.No.22/1-11-2 , Badevari Street, Ramavarappadu, Vijayawada Rural Mandal, N.T.R. District, A.P-521108, I have Changed my name as ADI LAKSHMI KALLEPALLI (New Name), W/O. VENKATA RAMANA, Hereafter my name is Known as ADI LAKSHMI KALLEPALLI (New Name), W/O. VENKATA RAMANA,, for all purposes.

చంద్రబాబుకు పెన్షన్‌దారులు కృతజ్ఞతలు చెప్పాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి పెన్షన్‌దారులు కృతజ్ఞతలు తెలపాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం పట్టణంలో పలు వార్డులు నియోజవర్గంలో పలు ప్రాంతాలలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ పెన్షన్ నగదు అందుకునేటప్పుడు లబ్ధిదారులు మోములో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. దళారుల అక్రమాలకు సరి చేస్తుంటే వైసీపీకి ఉలికెందుకని ప్రశ్నించారు. వైసీపీ దళారులు చేసిన అక్రమాలు బయటపడతాయని వారిలో ఆందోళన నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రావు, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన సమారాధనలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ మండలం కాజ గ్రామంలోని తూర్పు వీధి (రక్షిత మంచినీటి పథకం ప్రాంతంలో) వినాయకుని మండపం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా హాజరైనారు. ఈ సందర్భంగా వినాయకుని విగ్రహానికి పూజ చేసి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వీరంకి తులసీదాస్, నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, తాతా నారాయణ రావు, మురారి కిషోర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శీలం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - ఘంటసాల : దివ్యాంగులకు అందించే పెన్షన్ ద్వారా కూటమి ప్రభుత్వం వారికి ఆసరాగా నిలుస్తుందని జనసేన నేత కొండవీటి కృష్ణమూర్తి అన్నారు. ఘంటసాల మండలం శ్రీకాకుళంలో సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఇటీవల శ్రీకాకుళంకు చెందిన రామిశెట్టి లక్ష్మికి పెన్షన్లు తొలగింపు నోటీసులు అధికారులు అందించారు. దీనిపై అధికారులతో మాట్లాడి పెన్షన్ రీ వెరిఫికేషన్ పెట్టించినట్లు చెప్పారు. జనసేన నేత కొండవీటి శ్రీనివాసరావు, విఏఏ ఆలీ పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయండి : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర రోడ్లపై వర్షపు నీరు నిలువ ఉండకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా సోమవారం ఎంజీరోడ్, ఈట్ స్ట్రీట్, ఈనాడు, బెంజిసర్కిల్, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్, గుణదల ఈఎస్ఐ ఆసుపత్రి రోడ్, మాచవరం ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు రోడ్డుపై నిలువ ఉండకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గుణదల ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద పుల్లేటి కాలువ ప్రవహించే దారిలో ఉన్న అడ్డంకులను తొలగించటంతో వర్షపు నీరు నిలువలేదని, రోడ్లపై వర్షపు నీరు నిలువ ఉండే ప్రాంతాలకు ఇలాంటి శాశ్వత పరిష్కారాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా కృష్ణానది పక్కనే ఉన్న వన్‌టౌన్ లోబ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలువ ఉండటానికి

గల కారణాలను విశ్లేషించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈట్ స్ట్రీట్ వద్ద రోడ్డుపై వర్షంనీరు నిలువ ఉండటంపై కమిషనర్ ఈఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వర్షం నీరు నిలువ ఉండకుండా కాలువల్లో పూడిక తీయాలని ఆదేశించారు. కృష్ణలంక తారకరామా నగర్‌లో రోడ్డుపై వర్షం నీరు నిలువ ఉండకుండా మోటార్లతో తొలగించాలని ఆదేశించారు. వర్షాలు కురిచే సమయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్‌రెడ్డి, ఎఎంహెచ్‌వో డా.గోపాలకృష్ణ నాయక్, వీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్.. వైఖరి మార్చుకో : యార్లగడ్డ

విశాలాంధ్ర -గన్నవరం : అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడుని చూసి జగన్మోహన్‌రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హితవు పలికారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అందజేశారు. నెహ్రూనగర్‌లో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంటు రహదారి, సీసీ డ్రైన్లను మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో కలసి యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ మొదటిసారి ముఖ్యమంత్రి పదవిని స్వీకరించి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలపాటు పనిచేసిన చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో సైతం 15 ఏళ్ల పాటు క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారపార్టీ ఎమ్మెల్యేల అవమానాలను సైతం భరిస్తూ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రజల పక్షాన నిలబడ్డారని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అంటూ మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ప్రగల్భాలు పలకగా ఆయన పాలనతో విసుగెత్తిపోయిన ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. వైసీపీ నుంచి 11 మంది ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే వారంతా అసెంబ్లీకి రాకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 18వ తేదీ నుంచి జరుగనున్న అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు అందరు హాజరు కావాలని యార్లగడ్డ కోరారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారేమోనని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ రూ. 35 వేల కోట్లు ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన చంద్రబాబు ఇప్పుడు బడ్జెట్ 3.60లక్షలకోట్లుకు చేర్చి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసయ్య, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గూడపాటి తులసి మోహన్,దయ్యాల రాజేశ్వరరావు టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, బండి వెంకట్రావు, మానేపూడి సాంబశివరావు, యోగేంద్ర, మాదల నాని బాబు, గండికోట సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలో వ్యవసాయం

ఏఐకెఎస్ జెండాను ఆవిష్కరించిన మల్నీడి యల్లమందరావు

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలతో ప్రధానమైన వ్యవసాయం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉపాధ్యక్షుడు మల్నీడీ యల్లమందరావు విచారం వ్యక్తం చేశారు. అఖిల భారత రైతు సంఘం డిమాండ్స్ దినోత్సవరం సందర్భంగా జిల్లాలోని కొటికలపూడి గ్రామంలో ఏఐకెఎస్ పతాకాన్ని సోమవారం రైతు నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. యల్లమందరావు మాట్లాడుతూ ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటికే, 4.50లక్షలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన చెందారు. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించేందుకు, ఆత్మ హత్యల నివారణకు స్వామినాథన్ చేసిన విలువైన సూచనలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిదన్నారు. సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50శాతం అదనంగా కలిపి మద్దతు ధరలు ఇస్తామని 2014 ఎన్నికల ప్రణాళికలో పెట్టిన వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, 2025నాటికి కూడా చేయలేదని విమర్శించారు.. ప్రతి సంవత్సరం మద్దతు ధరలు లభించక, మన రైతాంగం సుమారు 3లక్షల కోట్లు నష్టపోతున్నారని పలు సర్వే సంస్థలు వెల్లడిస్తున్నాయని స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలను ప్రకటించి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మల్నీడి గోవిందరావు, యేద్లూరి పూర్ణచంద్రరావు, యేద్లూరి సీతయ్య, మల్నీడి వెంకట మంగేశ్వరరావు, యేద్లూరి రమేష్, మల్నీడి నాగేశ్వరరావు, కొమరవల్లి పోలు, బండి రామారావు, పీతా కొండలు, శీలం చంద్రం, శ్రీరామ గోపాలరావు, గుళ్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా సుహాసిని బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర, కూచిపూడి : పామర్రు నియోజక వర్గంలోని మొవ్వ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా దయాల సుహాసిని సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు.

సీఎం చంద్రబాబుకు టీడీపీ నేతల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయవాడ : 1995 సెప్టెంబర్ 1న నారా చంద్రబాబు నాయుడు మొట్ట మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని ఎన్టీఆర్ పార్లమెంట్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఇతర టీడీపీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పట్టాభి మాట్లాడుతూ ఈ 30 సంవత్సరాల కాలంలో ఇరవై ఏళ్ళు సీఎంగా ,పదేళ్లు ప్రతి పక్షంలో ఉన్నారని అధికారంలో ఉన్న ,ప్రతి పక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమాన్ని ఎప్పుడు మరవలేదని తెలిపారు. సీఎంగా చంద్రబాబు లేకపోతే రాష్ట్రం ఎన్నో రంగాల్లో వెనుకబడి ఉండేదని,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని పట్టాభిరామ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ అండ్ కన్స్ట్రక్షన్ కమిటీ ఛైర్మన్ గొట్టి ముక్కల రఘురామరాజు.ఆంధ్ర ప్రదేశ్ కుమ్మరి ,శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, అంగన్వాడి స్టేట్ మీడియా కో ఆర్డినేటర్ సి.హెచ్. మాధవి తదితర నాయకులు, పాల్గొన్నారు.

యూరియా నిల్వలపై ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-ఏ కొండూరు : తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, ఏ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట, మండలలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు మరియు సహకార సంఘ కార్యదర్శులతో సోమవారం మండల కేంద్రమైన ఏ కొండూరు మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నాలుగు మండలల వ్యవసాయ శాఖ , సహకార సంఘ కార్యదర్శులతో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముందుగా వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ఆరంభం ముందు పిఏసిఎస్‌లకు రైతు సేవ కేంద్రాలకు యూరియా నిల్వలు పెట్టకపోవడాన్ని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని మండలాల్లో అసలు యూరియా నిల్వలు లేకపోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే మిగతా మండలాల్లో యూరియా నిల్వలు ఆర్ఎస్‌కే కేంద్రాల్లో ఉండేలా అధికారులు పనిచేయాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కోపరేటివ్ సహకార సంఘాల ఫర్టిలైజర్ లైసెన్సులను రెవెన్యూల్లో ఉంచుకొని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ద్వారా అవసరమైనమేరకే సహకార సంఘాల్లో యూరియా నిల్వలు ఉంచుకునేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని యూరియాపై ఏదేమైనా ఉన్నతాధికారులతో లేదా మార్క్‌ఫెడ్ అధికారులతో ఇబ్బందులు ఏమైనా ఉంటే సెక్రటరీలు నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేద్దామన్నారు. సహకార సంఘాల రుణాలు ఇచ్చే సమయంలో రైతులకు సిబిల్ స్కోర్ ఉండాన్న ఆంక్షలపై ఉన్నత స్థాయి కోపరేటివ్ శాఖ అధికారులతో మనందరం మాట్లాడి సమస్యను

పరిష్కరించే విధంగా రైతులకు మేలు చేసే విధంగా పనిచేద్దామని ఆయన సెక్రటరీలను కోరారు. అలానే ఉద్యోగరీత్యా సెక్రటరీలు పడుతున్న సమస్యలు ఏమైనా ఉన్నాయా అని సెక్రటరీలను అడిగి తెలుసుకుని జీవో నెంబర్ 36 పై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సెక్రటరీలు సమస్యలపై నేను మాట్లాడతానని ఆయన సెక్రటరీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన కోఆపరేటివ్ సంఘాల సెక్రటరీలు వ్యవసాయ శాఖ అధికారులు, నియోజకవర్గ ఏడిఏ రంగారావు , టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు భరోతు పిక్లా నాయక్, రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం. మునియ్య, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి బీమానాయక్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి గోగులమూడి రాంప్రసాద్‌రెడ్డి, ఎస్ నరసింహారావు చీమలపాడు పిఏసిఎస్ అధ్యక్షుడు బెజవాడ శంకర్ ఏ కొండూరు పిఏసిఎస్ అధ్యక్షుడు మతకరాటపు హరిబాబు టీడీపీ గిరిజన నాయకులు బి గోపిరాజు వీ దేవిడ్ రాజు పాల్గొన్నారు

విశాలాంధ్ర

మంగళవారం । 02 । సెప్టెంబర్। 2025

కట్లేరు వంతెనకు విముక్తి ఎప్పటికో : కృష్ణయ్య

విశాలాంధ్ర-తిరువూరు: భారత్ కమ్యూనిస్టు పార్టీ గంపలగూడెం మండలంపార్టీ ఆధ్వర్యంలో సోమవారం కట్లేరు వంతెన త్వరిగతన నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ 26 గ్రామాలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు, ప్రాముఖ్యత కలిగిన కట్టలేరు బ్రిడ్జి కొట్టుకుపోయి ఆరు సంవత్సరాలు అవుతున్నా, నూతన వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతున్నాయని, ఎంతో ప్రాముఖ్యత కలిగిన కట్లేరు వంతెన పనులు చేపట్టకపోవడం ప్రభుత్వాల వైఫల్యమన్నారు. ప్రతి ఏడాది వరద వచ్చినప్పుడల్లా తాత్కాలిక తూరలు వేసి చేతులు దులుపు కుంటున్నారన్నారు. తేలికపాటి వర్షాలకే తాత్కాలికంగా వేసిన తూరలు, మట్టిరోడ్డు పలు దపాలుగా కొట్టుకుపోతుం దన్నారు. కాంట్రాక్టర్లకు వేలాది రూపాయల ప్రజాధనాన్ని నేలపాలు చేస్తున్నారు. ఇలా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడం సరైంది కాదన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల గ్రామ ప్రజలు, పిల్లలు తోటముల, కొమిర గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కస్తూరిబాయ మోడల్ స్కూల్ మొదలగు విద్యాసంస్థలు వున్నాయి. చదువు నిమిత్తము వివిధ చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు రావటానికి, వివిధ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు ఈ వంతెన ద్వారానే గంపలగూడెంకి రాకపోకలు సాగించాలి. ప్రాథమిక వైద్యశాలకి గంపలగూడెం, విజయవాడ, చీమలపాడు నుంచి ఖమ్మం, వైరా, హైదరాబాదు మొదలగు ప్రాంతాలకి రోగులు వివిధ ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇదొక్కటే మార్గం కావడంతో ఏదైనా ఎమర్జెన్సీగా వెళ్లాల్సిన సమయంలో 30 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో కట్టలేరు వంతెన నిర్మిస్తామని వాగ్దానాలు చేసి సంవత్సరం కాలం దాటిన మాటల చెప్పటమే కానీ, వంతెన నిర్మాణం చేపట్టడంలేదు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కట్టలేరు వంతెన నిర్మాణ పనులు త్వరిగతన మొదలు పెట్టకపోతే భారత్ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాన్ని ఉద్రిక్తత చేస్తామని అన్నారు. విజయవాడ నుండి గంపలగూడెం, నెమలి, ఖమ్మం, భద్రాచలం ముఖ్య పట్టణాలకు ఈ మార్గంలో వెళ్లే ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. చీమలపాడు నుండి నెమలి పుణ్యక్షేత్రం వరకు వంద అడుగుల రహదారి వేయ్యాలని, కట్టలేరు వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ పార్టీ కార్యదర్శి షేక్ నాగుల్ మీర, సీపీఐ నియోజకవర్గ పార్టీ నాయకులు ఉన్నం సాంబశివరావు, గంపలగూడెం మండల పార్టీ కార్యదర్శి రామకృష్ణ ,నంద్రు వెంకటేశ్వర్లు,కుమ్మరి కుంట్ల రామారావు,భాగ్యమ్మ, రావేలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కాజలో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బాధితుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. కొమ్ము రాంబాబుకు రూ.1,37,884 చెక్, కొమ్ము వాణికి రూ.27,740 చెక్, మునగాలహైమావతికి రూ.16,634 చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాస్, కాజాగ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఇలియోస్బ్రూవరీలో కింగ్‌ఫిషర్ ఉత్పత్తి ప్రారంభం

ఏపీలో యునైటెడ్ బ్రూవరీస్ కార్యకలాపాలు విస్తరణ

విజయవాడ: హైనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్), ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరిలో ఇటీవల లీజుకు తీసుకున్న ఇలియోస్బ్రూవరీలో తమ ప్రతిష్టాత్మక బ్రాండ్ కింగ్‌ఫిషర్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సందర్భంగా యునైటెడ్ బ్రూవరీస్ డైరెక్టర్ వివేక్ గుప్తా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో యుబిఎల్ తమ తయారీ కార్యకలాపాలను బలోపేతం చేస్తోందని నిదర్శనగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన ఇలియోస్బ్రూవరీ ప్రతి నెలా 4.5 లక్షల బీర్ కేసుల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. దీనితో శ్రీకాకుళంలోని బ్రూవరీ సామర్థ్యంతో కలిపి నెలకు 12 లక్షల కేసుల బీరు తయారీ సామర్థ్యాన్ని చేరుకుంటుందన్నారు. తద్వారా అధిక నాణ్యత గల బీర్ కోసం ఈ ప్రాంతంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగలదు అని చెప్పారు. 'ఇలియోస్బ్రూవరీలో ఉత్పత్తిని ప్రారంభించటం అనేది ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన వృద్ధి పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ఉత్పత్తిని స్థానికీకరించడం, మా సరఫరా చైన్ ను బలోపేతం చేయడం , స్థానిక పర్యావరణ వ్యవస్థకు దీర్ఘకాలిక విలువను సృష్టించడం ద్వారా, పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడానికి మేము మంచి స్థితిలో ఉన్నాము అని చెప్పారు. ప్రగతిశీల విధాన వాతావరణం , రాష్ట్రంలో మా ఉమ్మడి బ్రూవరీ నెట్‌వర్క్ మద్దతుతో కింగ్‌ఫిషర్ ప్రేమికులకు స్థిరంగా మంచి సేవలు అందించగలమని మేము నిర్ధారిస్తున్నాము అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, స్థిరమైన వృద్ధిని పెంపొందించడానికి , పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నామ'న్నారు. ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి ద్వారా 500 కంటే ఎక్కువమంది జీవనోపాధికి ఇలియోస్బ్రూవరీ మద్దతు ఇస్తుందని, ఇందులో ప్యాకేజింగ్, లాజిస్టిక్స్ మరియు పంపిణీ వంటి అనుబంధ పరిశ్రమలలో అవకాశాలను సృష్టించడం కూడా ఉంటుంది అని తెలిపారు.

యూనివర్శిటీలకు పూర్వ వైభవం తీసుకురావాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పేద వర్గాల యువతకు చదువు ఉంటేనే జ్ఞానం వస్తుంది,ఆ జ్ఞానం వల్లనే సమాజం అభివృద్ధి చెందుతుంది అందుకే యూనివర్సిటీలు ఏర్పాటు చేశారని నేడు అవి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువకు ఉన్నత విద్య దూరం చేసే విధంగా ప్రభుత్వా నిర్ణయాలు ఉండటంతో యూని వర్శిటీలు పరిస్థితి దుర్భలంగా తయ్యారు అవుతన్నా యని తక్షణం పూర్వ వైభవం తెచ్చేలా ప్రభుత్వం చర్య లు తీసుకోవాలి అనే ఉద్దేశంతో ఏపి ఇంటలెక్చువల్ ఫోరమ్ (ఏపిఐఎఫ్) ఏర్పాటు చేశామని లేబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఐ.ఎ.ఎస్.అధికారి జిఎస్ఆర్‌కె విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలు ఉన్నత చదువుకి వెనుక పడుతున్నారని అవేద వ్యక్తం చేశారు. అనేక రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో వైస్-ఛాన్సలర్లు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది నియామకం, బడ్జెట్ల కేటాయింపు, పాఠ్యాంశాలను రూపొందించడంలో అధిక రాజకీయ జోక్యం, అధికారిక జోక్యం పెరిగిపోయ్యిందన్నారు. ఈ పరిస్థితి విద్యా, పరిపాలనా, ఆర్థిక రంగాలలో స్వయంప్రతిపత్తి లేకపోవడానికి దారితీస్తుందన్నారు. ఆంధ్ర యూని వర్సిటీలో 1600 మంది ఉండాలి.. ఇప్పుడు కేవలం 160 మంది మాత్రమే ఫాకల్ట్ ఉంది. శ్రీ కృష్ణ యూనివర్సిటీలో 550 ఉంటే 50 మంది మాత్రమే వర్క్ చేస్తున్నారు. యూనివర్సిటీ లలో 12-15 శాతం వరకే స్టాఫ్ ఉంటే ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల నిర్వహణ,పనితీరు పూర్తిగా ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడి ఉంటుంది. యుజిసి నుంచి వచ్చే గ్రాంట్లు చాలా పరిమితంగా ఉంటున్నాయన్నారు. విశ్వవిద్యాలయాలు యుజిసి, ఎఐసిటిఈ, రాష్ట్ర ప్రభుత్వం యొక్క బహుళ నిబంధనలను పాటించడం లేదు అన్నారు. పిజి,పరిశోధన కార్యక్రమాలలో ప్రవేశానికి రాష్ట్ర స్థాయిలో ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తోందని, ఎసీ,ఎస్టీ,బిసీ వర్గాలకు పరిశోధనా విద్యార్థులకు అలాంటి సహాయం అందుబాటులో ఉండటం లేదన్నారు. విద్యను వ్యాపారంగా చేసిన వాళ్లకు మంత్రి పదవి ఇస్తున్నారని ఎద్దేవ చేశారు. .ప్రస్తుతం చదువు కున్న వారు బయటకి వచ్చిన వారికీ సరైన నైపుణ్యం లేదు. స్కిల్ సెంటర్స్‌కి వెళ్లి ట్రైన్. అవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. హై కోర్ట్ న్యాయవాది డా. రఘు మల్లేపల్లి మాట్లాడుతూ ప్రస్తుతం యూనివర్సిటీలలో ఏమి లేదు..కేవలం స్కెల్టన్‌లు మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల పరిస్థితి అధ్వనంగా ఉంటే ప్రయివేట్ యూనివర్సిటీ లకు మంచి పేరు ప్రఖ్యాతలు డబ్బు ఇస్తున్నారని ఎందుకు ఇంతా ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీలలో కోర్స్‌లను ఎందుకు తీసివేస్తున్నారు. అసలు తీసీవేయటానికి అసలు మీరు ఎవరు అని నీలదీశారు. యూనివర్సిటీల జోలికి వెళ్ళకండి అని ప్రభుత్వానికి చెప్తున్నామన్నారు.

పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్థానిక మాచవరం యర్రం వారి వీధిలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం పెన్షన్ దారులకు పెన్షన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పెన్షన్ దారుల ఆధార్‌కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ విధానం ద్వారా పరిశీలించారు. పెన్షన్ దారులతో ఆయన స్వయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోవటంతో పాటు ప్రతి నెలా పెన్షన్ వస్తున్నదీలేదీ, ఎంతిస్తున్నారు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం 6గంటల కల్లా పెన్షన్ పంపిణీ ప్రారంభిం చాలని, పెన్షన్ పంపిణీలో ఎలాంటి ఆలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి ఖచ్చితంగా పెన్షన్ అందజేయాలన్నారు. మధ్యాహ్నం 4.30గంటల వరకు సర్కిల్-1లో 20,376 పెన్షన్స్‌కు 18,284, సర్కిల్-2లో 25,794 పెన్షన్లుకు 22,694, సర్కిల్-3లో 20,381 పెన్షన్లుకు 17,996 పెన్షన్లు అందజేసినట్లు తెలిపారు. మిగిలినవి కూడా సత్వరమే అందజేస్తారని తెలిపారు. అనంతరం గులాబీతోటలోని అన్నా క్యాంటీన్‌ను పరిశీలించారు. అక్కడకు వచ్చిన ప్రజలతో మాట్లాడి స్వయంగా ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. త్రాగు, వాడకపు నీరు నిరంతరాయంగా రావాలని, నోడల్ ఆఫీసర్లు క్యాంటీన్లలో లోపాలుంటే వాటిని సరిచేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎఎంహెచ్‌వో డా.గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌లో 9 ఫిర్యాదులు

నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రోమ్‌లో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో 9 ఫిర్యాదులు వచ్చినట్లు వీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత జాయింట్ డైరెక్టర్ డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు.

యూరియా కొరతలేదు : వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): విజయవాడ రూరల్ మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎలాంటి యూరియా కొరత లేదని, రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరంలేదని వ్యవసాయశాఖ విజయవాడ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ) బీ వెంకటేశ్వరరావు తెలిపారు. రూరల్ మండలంలోని రైతులందిరికీ యూరియా సరఫరా చేస్తామన్నారు. మండలంలోని నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నందు రైతులకు సోమవారం 15 టన్నుల యూరియాను పంపిణీ చేశారు. విజయవాడ రూరల్ మండల వ్యవసాయాధికారి కె రఘురామ్‌తో కలసి ఏడీఏ వెంకటేశ్వరరావు స్వయంగా యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఏడీఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రూరల్ మండలానికి త్వరలో మరో 70 టన్నుల యూరియా రానున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని సొసైటీలకు యూరియాను సరఫరా చేస్తామన్నారు. సీజన్ ముగిసేంత వరకు మండలంలోని అన్ని గ్రామాలలో యూరియా అందుబాటులో ఉంటుందని, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. నున్న పీఏసీఎస్‌లో యూరియా పంపిణీ ప్రక్రియను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ యూ బంగ్రరాజు, విజిలెన్స్ ఏఓ కిరణ్ పరిశీలించారు.

బుకింగ్ క్లర్క్.. ఇష్టారాజ్యం!

- ప్రయాణికులతో దురుసు ప్రవర్తన
- మహిళలను ఏక వచనంతో పిలుస్తూ రుబాబు
- నిలదీసిన ప్రయాణికులతో గొడవలు
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): విజయవాడ మధురానగర్ రైల్వేస్టేషన్‌లోని రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్‌లో క్లర్క్ వ్యవహారం ఇష్టారాజ్యంగా వుంది. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తిస్తూ చిరాకుపడుతూ నిత్యం చిటపటలాడుతున్నారు. ముఖ్యంగా మహిళలను సైతం ఏకవచనంతో సంబోధిస్తూ రుబాబు ప్రదర్శి స్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే గొడవకు దిగి.. రిజర్వేషన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఇదే తరహాలో సోమవారం రిజర్వేషన్ కోసం వచ్చిన ఓ కుటుంబంతో రిజర్వేషన్ క్లర్క్ దురుసుగా ప్రవర్తించారు. లైనులో వచ్చిన వారిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతను శృతి మించి 'అడుక్కుతినేవాళ్లు..' అంటూ క్లర్క్ చేసిన వ్యాఖ్యలపై ఆ కుటుంబం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతనిపై ఫిర్యాదు చేసేందుకు అక్కడ ఆధికారులు ఎవరూ లేకపోవడంతో మెయిన్ రైల్వేస్టేషన్‌కు వెళ్లింది. మధురానగర్ రైల్వేస్టేషన్ రిజర్వేషన్ కౌంటర్‌లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో క్లర్క్ ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారిందని తరచూ ఇక్కడికి రిజర్వేషన్ కోసం వచ్చే ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తల్లికి వందనంపై ఫిర్యాదులు వస్తే వేటే

మున్సిపల్ అధికారులకు చీఫ్ విప్ జీవీ హెచ్చరిక

విశాలాంధ్ర - వినుకొండ : పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఒకటో వార్డు పరిధిలోని సిద్ధార్థ నగర్‌లో పర్యటించారు. పెన్షన్లు పంపిణీ చేసే క్రమంలో పలువురు మహిళలు తమకు తల్లికి వందనం డబ్బులు పడలేదని కొందరు మహిళలు జీవికి మొరపెట్టుకున్నారు. దీంతో ఆగ్రహించిన జీవి, మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తూ సర్వే పూర్తి స్థాయిలో ఎందుకు చేయలేదు మరల ఇలాంటి ఫిర్యాదులు వస్తే సంబంధిత వ్యక్తులను సస్పెండ్ చేయడం జరుగుతుందని జీవి హెచ్చరించారు. పూర్తిస్థాయి విచారించి సంబంధిత లబ్దిదారులకు తల్లికి వందనం అందేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను ఆదేశించారు.

స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు కైవసం

విశాలాంధ్ర - వినుకొండ : గుడ్ షెఫర్డ్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఇన్నారెడ్డి అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేసి పల్నాడు జిల్లాలో చాలా పాఠశాలలు ఉన్నప్పటికీ స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు మన పాఠశాలకు రావడం గర్వించదగ్గ విషయం అని తెలిపారు. స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు రావడానికి కారణమైన పిఈటి అజీమ్, వెంకట్ లను ప్రత్యేకంగా అభినందించారు. మన పాఠశాలలో చదువుతో పాటు క్రీడలను కూడా సమానంగా గౌరవిస్తూ ఆడిస్తున్నామని తెలిపారు. క్రీడలలో విద్యార్థులు రాణించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మూడు శాతం ఉద్యోగాలు క్రీడాకారులకు కేటాయించారని తెలిపారు. సాఫ్ట్ బాల్ గేమ్ లో జాతీయ క్రీడల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించిన అమీర్ సాయి ని సన్మానించామని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ సునీత 595 మార్కులతో పట్టణం మొదటి స్థానంలో నిలిచామని, అలాగే క్రీడల్లో జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. స్కూల్ కరస్పాండెంట్ సుందర్ రెడ్డి, డైరెక్టర్లు మంజుల రెడ్డి, మదన్ రెడ్డి, కిరణ్ రెడ్డి, ప్రమీల, వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా శివాంజి, వాగ్యనాయక్

విశాలాంధ్ర - వినుకొండ : ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ పల్నాడు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం వినుకొండలోని గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో విద్య వ్యవస్థను సంపూర్ణంగా నిర్వీర్యం చేస్తు నేను మేనుమేషాలు లెక్కిస్తుందని అన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ల కోసం చూస్తూ ఉన్న కనీసం ఎంత వరకు పూర్తిస్థాయిలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం, అదేవిధంగా గత ప్రభు త్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తానన్న కూటమి ప్రభుత్వం నేటికీ ఈ జీవో గురించి మాట్లాడకపోవడం రాష్ట్రంలో పీజీ చదువుకున్న విద్యార్థు లకు శాపంగా మారిందని అన్నారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పీజీ విద్యార్థులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఫీజు రియంబర్స్మెంట్ కొనసాగించాలని ఆశ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సమస్యలను తక్షణ పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పల్నాడు అధ్యక్ష కార్యదర్శులు శివాంజి, వాగ్యనాయక్ ఉపాధ్యక్షులు సుబ్బారావు సహాయ కార్యదర్శి సుందర్ కమిటీ సభ్యులుగా పృథ్వి నారాయణ, అశోక్ వర్ధన్, దుర్గాప్రసాద్, బంగారం, ఆమోస్ నవీన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జాతీయ పోషకాహార దినోత్సవం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక నంది పాఠశాలలో సోమవారం జాతీయ పోషకాహార దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు పోపూరి రామాంజనేయులు అధ్యర్యంలో నిర్వహించారు. స్థానిక సచివాలయం (2) ఏఎన్ఎం భాగ్యలక్ష్మి పాల్గొని విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కలిగించారు.

చంద్రబాబు 50 ఏళ్ల ప్రజాజీవితం ఆదర్శం

- పింఛన్ల పంపిణీలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : సీఎం చంద్రబాబు 50 ఏళ్ల సుదీర్ఘ ప్రజాజీవితం ఆదర్శమని, నీతి నిజాయతీలకు నిలువుటద్దం, ఆయనకు సాటి లేరు, వేరెవరూ రాలేరని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తొలిసారి సీఎంగా బాధ్యతలు తీసుకుని 30 ఏళ్లు అవుతున్న సందర్భాన్ని తరచి చూస్తే సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అన్న పదాలకు నిర్వచనంగా నిలిచారని కొనియాడారు. త్వరలోనే సుమారు 10 లక్షల మందికి సామాజిక పింఛన్లు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వినుకొండ ఒకటో వార్డు సిద్ధార్థ నగర్‌లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను అందజేశారు. అనంతరం జీవి మాట్లాడుతూ చంద్రబాబు 1995 సెప్టెంబర్ 1న మొదటిసారి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, అప్పట్నుంచీ ప్రజా జీవితంలో అరుదైన ఆదర్శ సీఎంగా దేశంలోనే నిలిచారన్నారు. మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో సముచిత అవకాశాలు ఇచ్చారని, రాజకీయాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహించారన్నారు. దేశంలో డ్వాక్రా సంఘాలను ప్రారంభించిన తొలి సీఎం చంద్రబాబు అని మహిళలందరూ చాలా గర్వంగా చెబుతున్నారన్నారు. పింఛన్ల విషయానికొస్తే ఒకే సంతకంతో రూ.3 వేల పింఛను రూ. 4వేలు.. దివ్యాంగులకు పింఛన్ రెట్టింపు చేసిన ఏకైక సీఎం చంద్రబాబు అని, అలాంటి పాలనలో ఎవరు దేనికి భయడాల్సిన పరిస్థితి రాదన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో వైకాపా చేస్తున్న విష ప్రచారాల్ని నమ్మాల్సిన పని లేదన్నారు. 64లక్షల మందికి ఏటా రూ.34 వేల కోట్లతో అందిస్తున్న సామాజిక పింఛన్లు దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమంగా పేర్కొన్నారు. రైతులంతా స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన అమరావతిపై ఇప్పటికీ అమానుష అసత్య ప్రచారాలు వైకాపాకి నీచ వైఖరికి నిదర్శనమన్నారు. వీటి మధ్యనే సీఎం చంద్రబాబు పోలవరం, అమరావతిని పరుగులు పెట్టిస్తున్నారని త్వరలో ఆ ఫలితాలు చూస్తామన్నారు. 90శాతం రాయితీపై అందిస్తున్న డ్రిప్ పరికరాలను రైతులంతా సద్వినియోగం చేసుకుని ఉద్యాన పంటల్లో కొత్త విప్లవం తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌ను సద్వినియో గం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు పీవీ సురేష్ బాబు, గంధం కోటేశ్వరరావు, బొంకూరి రోశయ్య, గోవిందరాజులు, మున్సిపల్ కమిషనర్ ఎం సుభాష్ చంద్రబోస్, శానిటరీ అధికారి ఎస్కే ఇస్మాయిల్, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులు ఫుల్... బస్సులు మాత్రం నిల్...

- ప్రయాణికుల అవస్థలకు నిలయంగా వినుకొండ ఆర్టీసీ బస్టాండ్

విశాలాంధ్ర - వినుకొండ : కారంపూడి, విజయవాడ, పిడుగురాళ్ల మార్గాల్లో బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శని, ఆదివారాలు సెలవులు కావడంతో, సోమవారం రోజున బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. బస్సులు సరిపోక రద్దీగా మారడంతో, బస్సెక్కిన వారికి, బస్సు కోసం ఎదురుచూసే వారికి తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ప్రయాణికుల ప్రకారం, ప్రస్తుత బస్సు సర్వీసులు వారి అవసరాలకు ఏ మాత్రం సరిపో వడం లేదని మహిళా ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం మరియు సాయంత్రం వేళల్లో రద్దీ మరింత ఎక్కువగా ఉంటోంది. కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి గంటల తర బడి బస్సులు కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఈ పరిస్థితులపై సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, కారంపూడి, విజయవాడ మార్గాల్లో అదనపు బస్సు సర్వీసులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రజల రవాణా అవసరాలను తీర్చడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ఆర్టీసీ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు త్వరగా స్పందించి, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించాలని ప్రయాణికులు కోరుతున్నారు. డిపో మేనేజర్ జె.నాగేశ్వర రావును వివరణ కోరగా శని, ఆదివారాలు సెలవులు కారణంగా సోమవారం రద్దీ పెరిగిందని మహి ళా ప్రయాణికులు కొంత ఇబ్బంది పడ్డ మాట వాస్తవమేనన్నారు.

తహశీల్దార్‌గా కరుణ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి : దుర్గి తహశీల్దార్‌గా జి.కరుణ కుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. దీంతో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు తహశీల్దార్‌గా పనిచేస్తూ దుర్గికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు, పల్నాడు జిల్లాలో పలు మండలాల్లో పనిచేశానని, పల్నాడు అంతా సుపరిచితమే అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, అర్జీలను సకాలంలో పరిష్కరించి ప్రజల మన్ననలు పొందుతానని తెలిపారు. సమస్యలను సిబ్బంది ద్వారా తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అత్యవసరం అయితే ఎప్పుడైనా ఏ సమయంలో అయిన ఫోన్‌లో సమాచారం తెలపవచ్చన్నారు. అందరం సమిష్టిగా పనిచేసి మండలాన్ని ప్రగతి పథంలో నడిపిద్దామని అన్నారు. తొలుత కార్యాలయ ఉద్యోగులు, వీఆర్వోలు తహశీల్దార్‌ను కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

చరిత్రలో లేని విధంగా నియోజకవర్గంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : చరిత్రలో లేని విధంగా మంగళగిరి నియోజకవర్గానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు వల్లభోతుల శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి మండలం చినకాకానికి చెందిన గద్దె పాటి తులసీ హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో కొంతకాలంగా చికిత్స పొందుతున్నారు. పేద కుటుంబానికి చెం దిన వారు కావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమ తమవుతున్నారు. స్థానిక నాయకులు వారి ఆర్థిక పరిస్థితిని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి గద్దిపాటి తులసీ వైద్య ఖర్చులు కోసం రూ. 15 లక్షలు మంజూరు చేయించారు. స్థానిక నాయకులు సోమవారం గద్దె పాటి తులసికి ఇంటికి వెళ్లి రూ.15 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వల్లభోతుల శ్రీనివాస రావు మాట్లాడుతూ మంగళగిరి నియోజక వర్గంలోని పేద ప్రజలకు ఆసుపత్రి ఖర్చులు భారం కాకూడదని మంత్రి నారా లోకేష్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్షల విలువైన చెక్కులు అందజేసి ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిచ్చిరెడ్డి, చినకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరిబాబు, బొర్రా కిరణ్ కుమార్, చాగర్ల మూడి నరేంద్ర కుమార్, వెంకట నాగబాబు పాల్గొన్నారు.

సైడ్ కాలువలు నిర్మించండి

విశాలాంధ్ర - మాచర్ల : సీసీ రోడ్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా సైడ్ కాలువలు ఏర్పాటు చేయడం లేదని పట్టణంలోని 3వ వార్డు వాసులు సోమవారం కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అ వార్డు వాసులు షేక్ అమీనావలి, షరీఫ్ మౌలాలి, షరీఫ్, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు సైడ్ డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో మురుగునీరు అంతా రోడ్ల పైకి వస్తుందని, వర్షాకాలంలో వర్షం నీటికి తోడు మురుగునీరు ఇళ్ల మధ్య నిలబడటంతో దోమల ఉధృతి పెరిగిందన్నారు. ఇప్పటికైనా సీసీ రోడ్డుకు ఇరు వైపుల డ్రైనేజీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం కమిషనర్ వేణుబాబుకు వినతిపత్రం అందజేశారు. షేక్ జానీ, మస్తాన్, సుభాని, భాష, లలిత, వలి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శిగా గుత్తా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-తుళ్లూరు : స్థానిక కేవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుత్తా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక య్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. అంకితభావంతో విధులు నిర్వర్తించే సీనియర్ హెచ్ఎం శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం గర్వంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్, రాజశేఖర్, కొప్పుల రమేష్, రాయపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస రావు, నిడుముక్కల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కేవీ కోటేశ్వరరావు, తుళ్లూరు క్లస్టర్ సీఆర్‌పీలు షేక్ బుడేసాహెబ్, పి.ఆనందరావు పాల్గొన్నారు.

ఆరుద్ర భూలక్ష్మిని సన్మానించిన జవ్వాది కిరణ్ చంద్

విశాలాంధ్ర - మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియామకమైన ఆరుద్ర భూలక్ష్మిని మంగళగిరి పట్టణంలోని ఎంఎస్ఎస్ భవన్‌లో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కిరణ్‌చంద్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఆరుద్ర భూలక్ష్మి కీలకపాత్ర పోషిస్తారని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందిస్తారని ఆశిస్తున్నామన్నారు. మహిళలు ఉన్నత పదవుల్లో రాణించడం సమాజానికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదాల రమేష్ బాబు, భావన శ్రీనివాసరావు, బొర్రా శ్రీకాంత్ పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - మేడికొండూరు : ప్రతి నెల ఒకటవ తేదీ పెన్షన్ లబ్ధిదారులు పండుగ వాతావరణంలో ఇంటి వద్దే పెన్షన్లు తీసుకుంటున్నట్లు స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం మేడికొం దూరు మండలంలోని సిరిపురం, సరిపూడి, వెలవర్తిపాడు గ్రామాలలో లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయడం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. మండలంలోని 17 గ్రామ సచివాలయాల్లో మొత్తం 7864 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.3,37, 45,000లను పంపిణీ చేస్తున్నట్లు శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ఎంపీడీవో డేవిడ్ ప్రభాకర్, డిప్యూటీ మండలఅభివృద్ధి అధికారి పూర్ణ శంకరరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుద్ర భూలక్ష్మికి ఘన సన్మానం

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని ఎంఎస్ ఎస్ భవన్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఆరుద్ర భూలక్ష్మిని టీడీపీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆమెకు శాలువాతో సత్కారం చేసి పుష్పగుచ్ఛం అందజేసి అభినం దనలు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఆరుద్ర భూలక్ష్మి నియామకం, నిష్ట, కృషి, సేవాతత్వం గుర్తింపుగా ఈ బాధ్యతలు లభించాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం మరింత శ్రద్ధగా పని చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానా లను అధిరోహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లి ఏసుబాబు, పొన్నం శ్రీను, పిన్నబోయిన నరేంద్ర, నల్లగొర్ల నాగరాజు, మువ్వా వెంకటేశ్వరరావు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సత్తెనపల్లి : ఇంటింటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అందచేశారు. సోమవారం సత్తెనపల్లి నియోజకవర్గంలో ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సత్తెనపల్లి పట్టణం 20వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి కన్నా లక్ష్మీనారాయణ అందచేశారు. 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. 30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అన్న పదాలకు నిర్వచనంగా నిలిచారు. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసారన్నారు. దార్శని కుడు అలుపెరుగని శ్రామికుడు విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడన్నారు. తొలిసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్ల పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో ఏఐకేఎస్ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెదకాకాని : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెదకాకాని సెంటర్‌లో రైతు డిమాండ్ డే సందర్భంగా ఏఐకేఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఎదుర్కొం టున్న సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయటం కోసం ఏఐకేఎస్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘమును 1936లో స్థాపించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పూనుకొని ప్రకృతి విపత్తులు సంభవించి పంటలు పాడైపోయి నష్టం వాటిల్లినప్పుడు ప్రభుత్వాలపై పోరాటాలు చేసి రైతులకు న్యాయం జరిగే విధంగానూ ప్రభుత్వాల ద్వారా విత్తనాలు ఎరువులు సబ్సిడీపై రైతులకు అందే విధంగాను అలుపెరగని పోరాటం చేసి సాధించటంతో పాటు నకిలీ విత్తనాలను కంపెనీల బారిన పడకుండా రైతులను కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కౌలు రైతులందరికీ కౌలు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇప్పించడంతోపాటు సబ్సిడీపై విత్తన రాయితీలు, రైతు పెట్టుబడి సాయం కౌలు రైతులకు అందించాలని, స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కౌలు సంఘం నాయకులు విఠల్‌రెడ్డి, జగన్నాథం, పుప్పాల సత్యనారాయణ, రెంటాల కుమారి, షేక్ బాషీదు, ఆర్.మోజెష్ బాబు, సిహెచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఫెన్సింగ్‌లో డాన్‌బాస్కో విద్యార్థులకు కాంస్య పతకాలు

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు మండలం పచ్చలతాడిపర్రు గ్రామంలోని డాన్ బోస్కో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఫెన్సింగ్ గేమ్ ఛాంపియన్‌షిప్ -2025 పోటీలలో కాంస్య పతకాలు సాధించి తమ సత్తాచాటుకున్నారు. ఈ సందర్భంగా డాన్ బోస్కో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ క్లెమెన్షియ మాట్లాడుతూ గత నెల 30వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆంధ్రప్రదేశ్ 11వ రాష్ట్రస్థాయి అండర్ 17 బాలబాలికల ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్-2025 క్రీడలలో పాఠశాల విద్యార్థులు బ్రాంజ్ మెడల్స్ సాధించడమే కాక తృతీయ స్థానంలో నిలబడి ఘనవిజయం సాధించారని పేర్కొన్నారు. భారతదేశంలో అత్యుత్తమ శిక్షణను ఇచ్చే అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయి అకాడమీ) ద్వారా శిక్షణ పొంది (ఎన్ఎస్ఎన్ఐఎస్) అత్యుత్తమ కోచింగ్ ఇస్తూ విజయాల వైపు విద్యార్థులను పరుగులు తీయిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు, ఫెన్సింగ్ కోచ్ కూచిపూడి సిసింద్రీని ఆమె ప్రత్యేకంగా అభి నందించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి కలిగి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడలలో పాల్గొని ఊరికి, పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఫెన్సింగ్ గేమ్‌లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఏ.సింధు, ఏ.ప్రణీత, ఫైల్ ఈవెంట్‌లో థర్డ్ ప్లేస్ సాధించిన సిహెచ్ అనూహ్య, ఎం.శారదా దేవి, ఎస్.పూజా సహస్ర విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - తాడికొండ : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో పలుచోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను అధికారులు సోమవారం పంపిణీ చేశారు. మండలంలో 46 రేషన్ షాపులు ఉండగా, 22,575 రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. తాడికొండలో టీడీపీ నాయకులతో పాటు రెవెన్యూ అధికారులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వోలు మాల్యాద్రి, బ్రహ్మయ్య, టీడీపీ గ్రామ అధ్యక్షులు ఆలపాటి బాలయ్య, నాయకులు మక్కెర శ్రీనివాసరావు, నూతక్కి సాంబశివ రావు, కొలికిపూడి బుల్లయ్య, బొబ్బిలి భాస్కరరావు, జఫరుద్దీన్, రామినేని శంకర్రావు, సన్నే, కనగాల సాంబయ్య పాల్గొన్నారు.

నేడు తహశీల్దార్‌గా ఎన్.దుర్గేష్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - గురజాల : గురజాల మండలం నూతన తహశీల్దార్‌గా ఎన్.దుర్గేష్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు రెవెన్యూ కార్యాలయం తెలిపింది. ఈయన సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయం నుంచి రానున్నారు. ముందుగా రాజుపాలెం తహశీల్దార్‌గా పనిచేశారు. ఇప్పటివరకు ఇన్‌చార్జ్ బాధ్యతలను దాచేపల్లి తహశీల్దార్ జి.శ్రీనివాసు నిర్వహించారు. గత తహశీల్దార్ వైవీబీ కుటుంబరావును సస్పెండ్ చేసిన విషయం విధితమే. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 2 అర్జీలు అందినట్లు డిప్యూటీ తహశీల్దార్ డి.శ్రీనివాసరావు తెలిపారు. గురజాలలోని పొలం కొలతలకు అర్జీ దాఖలు అయిందని అన్నారు.

బండలాగుడు పోటీలలో మేదరమెట్ల ఎడ్ల జతకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : స్థానిక ప్రత్తిపాడులో జరుగుతున్న ఎద్దుల బండలాగుడు పోటీలలో నాలుగో రోజులో భాగంగా మేదరమెట్లకు చెందిన చౌదరికి చెందిన ఎడ్లజతకు ప్రథమ స్థానం లభించింది. వీరికి కమిటీ వారు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రత్తిపాడు కమిటీ , కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో ఆదుకున్న ఎన్టీఆర్ భరోసా

విశాలాంధ్ర - మంగళగిరి : అనారోగ్యంతో మంగళగిరిలోని ఎయిమ్స్ వైద్యశాల ఐసీయూ విభాగంలో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన 16వ సచివాలయ పరిధి నివాసి కోరమట్ల మల్లేశ్వరికి వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలు అందజేశారు. మహిళా పోలీస్ ఉద్యోగిని టి.దివ్య వేణి ఆసుపత్రికి సైతం వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును అందించడం పట్ల బాధితురాలి కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

రెంటాలలో ప్రహరీగోడ ప్రారంభం

విశాలాంధ్ర - రెంటచింతల : రెంటాల ప్రాథమిక పాఠశాలకు రూ.లక్ష రూపాయల విరాళం ఇవ్వటం అభి నందనీయమని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. బీజేపీ నేత ఇగుటూరి రాజశేఖరరెడ్డి ఆర్థిక సహాయంతో నిర్మిం చిన ప్రహరీగోడను సోమవారం ఎంపీడీవో ప్రారంభించారు. సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ4 పథకం లక్ష్యం అదేనన్నారు. పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే శ్రీమంతులు ప్రోత్సాహం అవస రమన్నారు. ఈ కార్యక్రమంలో దాత రాజశేఖరరెడ్డిని ఘనంగా సన్మానించారు.

అంతర్‌జిల్లా దోపిడి దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అంతర్‌జిల్లా దోపిడి దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.13 లక్షల విలువైన బంగారం రికవరీ చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో అరెస్ట్ వివరాలను ఎస్పీ వెల్లడించారు. 2025 ఆగస్టు 26న మధ్యాహ్న సమయంలో కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తోట గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న 78 సంవత్సరాల వృద్ధ మహిళ బొల్లిముంత బుల్లెమ్మ నిద్రిస్తుండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేసి, ఆమె ఒంటిపై ఉన్న సుమారు రూ.13 లక్షల విలువైన బంగారు ఆభరణాలు దోచుకెళ్లారని ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేశారన్నారు. తదుపరి తెనాలి రూరల్ సీఐ ఉమేష్ కేసు దర్యాప్తు చేపట్టారని, పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ఆ సీసీ టీవీ కెమెరాలలో రికార్డు అయిన ఫుటేజీలో ఒక బైకుపై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఘటనా స్థలంలో లభించిన ఆధారాలను బట్టి విచారించగా కుంచపు దుర్గాప్రసాద్, కొత్తపల్లి ఎలీశా ఇద్దరు రాత్రి పూట కట్టేసి ఉన్న గేదెలను, గొర్రెలు/పొట్టేళ్లను, పార్క్ చేసి ఉన్న బైక్‌లను, ఇంటి తలుపులు పగులకొట్టి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగిలించి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుని చెడు వ్యసనాలకు ఖర్చు పెడుతూ ఉంటారని తెలిసిందన్నారు. ఈ క్రమంలో అత్తోట గ్రామంలో ఏదొకటి దొంగిలిద్దామని వచ్చి ఒంటరిగా ఉన్న బొల్లిముంత బుల్లెమ్మను చూసి రెక్కీ నిర్వహించి, చుటుప్రక్కన జన సంచారం లేదని నిర్ధారించుకుని ఒక ఇనుప రాడ్డుతో ఆమె తలపైన బలంగా దాడి చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారపు ఆభరణాలు దొంగిలించుకుని పారిపోయారన్నారు. వీరితో పాటు బంగారు ఆభరణాలు దాచి పెట్టడం, వాటిలో సగభాగం విక్ర యించడంలో పాత్ర పోషించిన మొదటి నిందితుడు కుంచెపు దుర్గా ప్రసాద్ భార్య మున్నంగి ప్రియాంకను కూడా అరెస్ట్ చేశామన్నారు. తెనాలి ఎస్‌డీపీఓ బి.జనార్ధన్ రావు పర్యవేక్షణలో తెనాలి రూరల్ సీఐ ఆర్.ఉమేష్, కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వరరావు, తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్, ఏఎస్సై పోతురాజు, హెడ్ కానిస్టేబుల్ రామకోటేశ్వరరావు, కానిస్టేబుల్ రామకృష్ణ, మహిళా కాని స్టేబుల్ హమీమ్‌ల బృందంతో కలిసి కేవలం 5 రోజుల్లోనే కేసును చేధించారు. వారికి ఎస్పీ అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు.

సీఏం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర కాంతి కుమార్ బీసీ నేతలతో కలిసి సోమవారం స్థానిక బీపీ మండల్ విగ్రహం దగ్గర తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి హృదయపూరక అభినందనలతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీలపై వివక్షత చూపుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మాది ప్రజల ప్రభుత్వం: ఎమ్మెల్యే నరేంద్ర

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని మెయిన్ సెంటర్‌లో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ మా ఎన్‌డీఏ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని నిరంతరం పేద ప్రజల కోసం పనిచేస్తుందని గత ఐదు సంవత్సరాలలో వైసీపీ పాలనలో పేద ప్రజలను గాలికి వదిలేసిందన్నారు. వాళ్లు ప్రజా సమస్యలపై ఎప్పుడు కూడా స్పందించలేదని వారి ప్రభుత్వ హాయంలో అనేకమంది పెన్షన్లు తీసేసారని, అలాగే ఒక్క రేషన్ కార్డు కొత్తది ఇవ్వలేదన్నారు. మా ప్రభుత్వం అలా కాకుండా ప్రతి పేదవారికి లబ్ధి చేకూరాలని అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందాలని ఉద్దేశంతో అందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం మండలంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ముందుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని సమస్యలపై అధికారులతో సమిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వడ్డాణం మార్కండేయులు బాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్ధార్ కృష్ణ కాంత్, మండల పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల తనిఖీ

విశాలాంధ్ర - తెనాలి : ఎరువుల సరఫరాలో అంతరాయం కలగకుండా తీసుకునే చర్యల్లో భాగంగా సోమవారం గుంటూరు జిల్లా విజిలెన్స్ , ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు, స్థానిక వ్యవ సాయ అధికారి సంయుక్త ఆధ్వర్యంలో తెనాలి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడ డమే కాకుండా ఎరువులు కొన్న కొందరు రైతులకు కాల్ చేసి ఆరా తీశారు. మణికంఠ ఎంటర్‌ప్రైజెస్, అవుతు కులంరెడ్డి షాపులను తనిఖీ చేసి హోల్ సేల్ గోడౌన్లను స్థాకులను రికార్డులను పరిశీలించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్లు కె.చంద్రశేఖర్, పి.శివాజీ, విజిలెన్స్ వ్యవసాయ అధికారి సిహెచ్. ఆదినారాయణ, స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సుధీర్‌బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రూ.3.05 లక్షలకు వినాయకుని లడ్డు దక్కించుకున్న బిల్డర్ చెన్నంశెట్టి శివ

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : స్థానిక గోరంట్ల లోని ఏబిసి వాటర్ వ్యూ గేటేట్ అపార్ట్మెంట్‌లో గణపతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ మేరకు సోమవారం ఏబిసి అపార్ట్ మెంట్ నిర్మించిన సాయిసిరి అధినేత, ప్రముఖ బిల్డర్ చెన్నంశెట్టి శివ రూ.3.05 లక్షలకు వినాయకుని లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శివను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏబిసి. సెక్రెటరీ ఇమ్మడి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME & SURNAME

I, **VENKATA KIRHSORE JANDEMM** (Old Name), S/o. **SATYANARAYANA JANJANAM**, Resident of Door No: 33-15-732, Beside Yaganti Apartment, Vasantharayapuram, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my name (inlude surname also) as **JANJANAM VENKATA KISHORE** (New Name) S/o. **SATYANARAYANA JANJANAM.** Hereafter my name (inlude surname also) is known as **JANJANAM VENKATA KISHORE** (New Name) S/o. **SATYANARAYANA JANJANAM.**

CHANGE OF NAME

I, **GOPIREDDY JAYA BHARATHA REDDY** (Old Name), Doctor, Resident of D.No. 11-8-7/4, Ramireddy peta, Narasaraopet, Palnadu Dt, A.P-522601 has changed my name to **GOPIREDDY JAYA BHARATH REDDY** (New Name) hereafter my name is known as **GOPIREDDY JAYA BHARATH REDDY**

పాస్‌పోర్ట్ పోయినది

పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం గుర్రంవారిపాలెం గ్రామానికి చెందిన **గుర్రం శ్రీనివాసరావు, తండ్రి సుబ్బారావు** అను నేను **08-08-2025 తేదిన** జిరాక్స్ నిమిత్తం గుర్రంవారిపాలెంలో పెండ్లి కార్యక్రమం నుండి వినుకొండ వెళ్లుచుండగా మార్గమధ్యలో **R1869852** అను నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికిన యెడల శావల్యాపురం పోలీస్ స్టేషన్ నందు కాని **8500585081కు** తెలుపగలరు.

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల వారి కోర్టు నందు

O.S 365/2022

బిట్వీన్ :
నేరెళ్ల వెంకట కోటయ్య - వాది
వర్సెస్
1. నూకలపాటి దీపిక,
2. నూకలపాటి జ్యోతిక - ప్రతివాదులు

To,
D1 - **నూకలపాటి దీపిక,** D/o. శ్రీను, 24 సంవత్సరములు, ఇంటి పని, 15వ బ్లాకు, 2వ లైను, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
D2 - **నూకలపాటి జ్యోతిక** D/o. శ్రీను, 22 సంవత్సరములు, ఇంటి పని, 15వ బ్లాకు, 2వ లైను, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు దావా మీ ఇరువురిపై దాఖలు చేయబడినందున కోర్టువారు మీకు ఎన్నిమార్లు సమన్లు జారీ చేయు నిమిత్తం ఆర్డర్ వేసిననూ మీరు తీసుకోనందున **ది.18-9-2025న ఉదయం 10:30 గంటలకు** మీ ఇరువురు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయని ఎడల మీ పరోక్షమందు దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

వాయిదా : **18-9-2025.**

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

నిమ్మల శ్యామలాదేవి, వాది తరపు న్యాయవాది
మాచర్ల-522426. సెల్: 8096993546

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల

O.S 192/2021

బిట్వీన్ :
మెడికొండ పార్వతి - వాది
వర్సెస్
బట్ల గుంట వెంకట్రావమ్మ వగైరా - ప్రతివాదులు

D2 To D4 :
D2 : బట్ల గుంట భవాని, భర్త మల్లిఖార్జున
D3 : బట్ల గుంట మంజు భార్గవి, తండ్రి మల్లిఖార్జున
D4 : బట్ల గుంట షణ్ముఖ శివ వెంకటేష్, తండ్రి మల్లికార్జున

D3 మరియు **D4** మైనర్ లైనందున తల్లి/ గార్డియన్ బట్ల గుంట భవాని అందరూ R/o. 1-39, రైల్వే గేటు దగ్గర, పాలువాయి గేటు, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా.

పై దావానందు మరియు అందులో దాఖలు కాబడిన పిటీషన్ల యందు మీరు **ది.22-10-2025న ఉదయం 10:30 గంటలకు** స్వయంగా గాని, లేదా అడ్వకేట్ ద్వారా శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియజెయ్యని ఎడల మీ పరోక్షమందు పై దావా మరియు దావాలో కాబడిన పిటీషన్లు తీర్మానించబడునని తెలియజేయుటమైనది.

వాయిదా : **22/10/2025.**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గట్ల సత్యనారాయణ రెడ్డి,
వాది తరపు న్యాయవాది, మాచర్ల - 522426.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ,నగరంపాలెం 1వ లైను, డోర్ నెం.26-2-11 కాపురస్తులు కొమ్మినేని వెంకటరావు గారి కుమారుడు అశోక్ కుమార్ గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తన తండ్రి మరియు సోదరి అయిన కొమ్మినేని వెంకట రావు,S/o. లేటు వెంకటేశ్వర్లు మరియు పొన్నగంటి లావణ్య, D/o.కొమ్మినేని వెంకటరావు,W/o. పొన్నగంటి వెంకట రాధాకృష్ణ గార్ల వద్ద నుండి ది.02-01-2023న నల్లపాడు యస్.ఆర్.ఒ ద్వారా దఖలు దస్తావేజు నెం.3/2023గా దఖలు పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.1692/1983 మరియు దఖలు దస్తావేజు నెం.866/2013లోని మొదటి పేజి గల దస్తావేజులు పెదకాకాని నుండి ఇంటికివచ్చు క్రమములో పోయినవి. సదరు ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.1692/1983 మరియు దఖలు దస్తావేజు నెం.866/2013లోని మొదటిపేజి కొరకు ఎంత వెతికిననూ, విచారించిననూ దొరికియుండలేదని, ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేయ వలసిందిగా కోరుచున్నాము. అంతేగాక షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టుజప్తులు, ఇతర లావాదేవీలు, అగ్రిమెంట్లు వగైరా వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 10 రోజుల లోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాత పూర్వకముగా లేదా చరవాణీ ద్వారా తెలియజేయగలరు. గడువు లోగా ఎట్టి క్లయిములు రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించబడును.

షెడ్యూలు:గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ యేరియాలో చేరి టౌన్ సర్వే కానటువంటి గుంటూరు సిటి, లాలుపురం రోడ్డు, సాయినగర్, 1వ లైను ఏరియా బాపతు అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం.194/1రు య.2-77 శెంట్లు మింజుమలె చ.గ.351-6 ల స్థలము,అందులోని మున్సిపల్ అసిస్మెంట్ నెం.1021189423, 1021189421ర్లు, డోరు నెం.25-25-141, 25-25-3/డి ర్లు గల చ.గ. 351-6లు స్థలం అందలి ఏ.సి.సి.రేకుల ఇండ్లు వగైరాలకు **హద్దులు:తూర్పు:**బొప్పా సత్య మోహనరావు గారి ఆస్తి హద్దు., అ.50లు,**దక్షిణం:**పచ్చా పెంచలయ్య, ఆరుమళ్ళ వెంకటరెడ్డి వగైరాల ఆస్తి హద్దు, అ.63-4లు,**పడమర:**దొడ్డా కృష్ణయ్య వరఫ్ కృష్ణమూర్తి గారి ఆస్తి హద్దు,అ.50,**ఉత్తరం:**అ.30లు వెడల్పు గల మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు హద్దు.అ.63-4లు.

వాకా ఇందిర ప్రియ నాగ దర్శిని, అడ్వకేట్,
జె.కె.సి. కాలేజ్ రోడ్డు, గుంటూరు సిటీ & జిల్లా. సెల్ : 8074094461

జోసిల్ లిమిటెడ్ (ది ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్ వారి అనుబంధ సంస్థ) **Jocil**

రిజిష్టర్డ్ కార్యాలయము : డోకిపర్రు 522438, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.
ఫోన్ : +91 98481 39135 ఇ-మెయిల్ : **jocil@jocil.net** వెబ్‌సైట్ : **www.jocil.in**
సిఐయన్ : L28990AP1978PLC002260 జియస్‌టి నెం: 37AACJ5606L1ZF

బుక్ క్లోజర్ మరియు ఇ-ఓటింగ్ నోటీసు

కంపెనీ యొక్క 47వ వార్షిక సర్వ సభ్య సమావేశము, బుధవారము, 24 సెప్టెంబరు, 2025 మధ్యాహ్నము 3.30 గంటలకు కంపెనీ రిజిష్టర్డ్ కార్యాలయము వద్ద , రిజిష్టర్డ్ ఇ-మెయిల్ ఉన్న సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా, మిగతా సభ్యులకు వారి రిజిష్టర్డ్ చిరునామాలకు పుస్తక రూపములో అనుమతించిన విధానము ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 47వ వార్షిక నివేదికతో పాటు పంపిన సర్వ సభ్య సమావేశపు నోటీసులో తెలియజేసిన విషయాల నిమిత్తం జరుగును. కంపెనీ సభ్యులు క్రింద తెలిపిన విషయాలు గమనించవలెను.

1. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 91 మరియు సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 42 ప్రకారం సభ్యుల రిజిష్టర్ మరియు వాటా మార్పిడి పుస్తకాలు శనివారం, 6 సెప్టెంబరు, 2025 నుండి శనివారం 13 సెప్టెంబరు, 2025 వరకు (రెండు రోజులు కలుపుకొని) వార్షిక సర్వ సభ్య సమావేశం నిమిత్తం మూసివేయబడును.
2. వార్షిక సర్వ సభ్య సమావేశానికి హాజరై ఓటు వేసే అర్హత కలిగిన ప్రతి సభ్యునికి తన బదులుగా హాజరై ఓటు వేయడానికి ప్రాక్సీని నియమించుకొనే హక్కు ఉంది. మరియు అటువంటి ప్రాక్సీ కంపెనీలో సభ్యుడు కానవసరం లేదు. ఒక వ్యక్తి కంపెనీ మొత్తం వాటా మూలధనంలో 10 శాతానికి మించకుండా వాటాలు కలిగియున్న 50 మంది సభ్యుల తరపున మాత్రమే ప్రాక్సీగా వ్యవహరించవచ్చు. కంపెనీ మొత్తం వాటా మూలధనంలో 10 శాతానికి మించిన వాటాలు కలిగియున్న సభ్యుడు ఒక్కరిని మాత్రమే ప్రాక్సీగా నియమించుకోవచ్చు. అయితే అటువంటి వ్యక్తి మరే ఇతర సభ్యుని తరపున ప్రాక్సీగా వ్యవహరించకూడదు. పూర్తి చేసి సంతకం చేసిన ప్రాక్సీ ఫారాన్ని సమావేశం ప్రారంభమయ్యే సమయానికంటే 48 గంటల ముందు కంపెనీ రిజిష్టర్డ్ కార్యాలయం వద్ద డిపాజిట్ చేయవలెను. కంపెనీలు మరియు సొసైటీలు మొదలగు వాటాదార్లు సమర్పించే ప్రాక్సీ ఫారాలతో పాటు సంబంధిత తీర్మానం అధికార నకలుని తప్పనిసరిగా జతచేయవలెను.
3. సర్వ సభ్య సమావేశం నోటీసుతో పాటు 47వ వార్షిక నివేదిక సభ్యులందరికీ పంపించడం 30 ఆగస్టు, 2025 నాటికి పూర్తి అయినది. నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.jocil.in లో మరియు ఇ-ఓటింగ్ ఏజన్సీ అయిన www.evotingindia.com లో అందుబాటులో ఉంచడమైనది.
4. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 44 ప్రకారం కంపెనీ సభ్యులకు, సర్వ సభ్య సమావేశంలోని తీర్మానాలపై తమ ఓటు హక్కు, వినియోగించుకోవడానికి వీలుగా, రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం కల్పించడమైనది. అయితే ఇ-ఓటింగ్‌లో పాల్గొనడం తప్పనిసరికాదు.
5. రిమోట్ ఇ-ఓటింగ్ 21 సెప్టెంబర్ 2025 ఉదయం 9.00 గంటలకు ప్రారంభమై 23 సెప్టెంబర్, 2025 సాయంత్రము 5.00 గంటలకు ముగుస్తుంది. ఆ తరువాత ఇ-ఓటింగ్ అందుబాటులో ఉండదు.
6. ఇ-ఓటింగ్ నిమిత్తము కటాఫ్ తేదీ 17 సెప్టెంబర్ 2025 . కటాఫ్ తేదీ అయిన 17 సెప్టెంబర్ 2025 నాటికి సభ్యులకున్న ఈక్విటీ వాటాల ఆధారంగా వారి ఇ-ఓటింగ్ హక్కులు పరిగణలోనికి తీసుకోవడం వలన, అనాటికి కంపెనీలో ఈక్విటీ వాటాలున్న సభ్యులందరూ వారి ఓటు హక్కును ఇ-ఓటింగ్ ద్వారా వినియోగించుకోవచ్చు.
7. సర్వ సభ్య సమావేశం నోటీసు పంపించడం పూర్తి అయిన తేదీ తరువాత సభ్యులై, కటాఫ్ తేదీ అయిన 17 సెప్టెంబర్ 2025 నాటికి ఈక్విటీ వాటాదారులుగా ఉన్నవారు, ఇ-ఓటింగ్ సూచనలలో తెలియజేసిన విధంగా వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఎంటర్ చేయడం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఒకవేళ వారు ఇ-ఓటింగ్ కోసం CDSL లో రిజిష్టర్ అయ్యుంటే, వారు తమ ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. వారు తమ పాస్‌వర్డ్‌ను మర్చిపోతే www.evotingindia.com లో ఉన్న "Forgot User Details/Password" ద్వారా పాస్‌వర్డ్‌ను మార్చుకోవచ్చును.
8. సర్వ సభ్య సమావేశానికి హాజరైన సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా పోల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సౌకర్యం కల్పించబడును.
9. సర్వ సభ్య సమావేశం నోటీసులో కంపెనీ వెబ్‌సైట్ www.jocil.in లో మరియు ఇ-ఓటింగ్ ఏజన్సీ వెబ్‌సైట్ www.evotingindia.com లో ఇ-ఓటు వేసే విధానం/సూచనలు తెలియజేయబడినవి.
10. ఒక్కసారి సభ్యులు వారి ఓటు హక్కు పైన తెలిపిన విధంగా ఇ-ఓటింగ్ ద్వారా వినియోగించుకుంటే సర్వ సభ్య సమావేశంలో ఆ ఓటును మార్చడంగాని లేదా పోల్ జరిగినప్పుడు వారి ఓటును మళ్ళీ వినియోగించడం గాని కుదరదు. కానీ ఆ సభ్యులు సమావేశానికి హాజరై అందులో జరిగే చర్చల్లో పాల్గొనవచ్చు.
11. ఇ-ఓటింగ్ సంబంధించిన ఫిర్యాదులకు బాధ్యులు : శ్రీ కె. రఘురామ్, సెక్రటరీ & డి.జి.యమ్ (ఫైనాన్స్) (సి.ఎఫ్.ఒ). వారిని పైన తెలిపిన అడ్రస్, ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

బోర్డు ఉత్తర్వు ప్రకారం
జోసిల్ లిమిటెడ్
జె. మురళీ మోహన్
మేనేజింగ్ డైరెక్టర్

స్థలం: డోకిపర్రు
తేది :01-09-2025

యూరియా కొరత లేదు.. ఆందోళన వద్దు

- జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సోమవారం యూరియా నిలువలపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు గానూ 34,556 మెట్రిక్ టన్నుల వినియోగం అంచనా వేయగా, ప్రభుత్వం ఇప్పటికే 34,418 టన్నులు సరఫరా చేసిం దన్నారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ వంటి అన్ని రకాల ఎరువులు కలిపి జిల్లాకు 1,09,347 మెట్రిక్ టన్నులు మంజూరు కాగా ఇప్పటివరకూ ప్రస్తు తం 58,673 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేశామని, మరో 50,674 మెట్రిక్ టన్నుల నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా అక్రమా లను అరికట్టేందుకు మండల స్థాయిలో తనిఖీ బృందాలు ఏర్పాటు చేశామ న్నారు. రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీల్లో అవకతవకలు అరికట్టేందుకు రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నిర్వ హిస్తున్న స్వమిత్ర సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ప్రతి రోజూ సర్వే జరుగుతున్న విధా నంపై కనీసం ఐదుగురి నుంచి అభి ప్రా యాలు స్వీకరించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులలో నైపుణ్యాలను పెం పొం దించే ఐగాట్ కర్మయోగి తరగతులను అధికారులు పూర్తిచేయాలని అన్నారు.

నూతన అసెస్మెంట్ విధానాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వం ఇటీవల ఎఫ్ఏ-1 పరీక్షలలో నూతనంగా రూపొందించిన అసెస్మెంట్ పుస్తక విధానం అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు బోధనా సమ యం హరించే విధంగా ఉందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు డి.పెద బాబు డిమాండ్ చేశారు. గుంటూరు ఎస్టీయూ భవన్‌లో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పెదబాబు మాట్లాడుతూ నూతన అసెస్మెంట్ విధానం విద్యార్థులు ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురిచేసేదిగా ఉం దని, తద్వారా నాణ్యమైన విద్యకు విద్యార్థులు దూరమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అసెస్మెంట్ బుక్స్ ద్వారా పరీక్షా విధాన ప్రభావం ఎఫ్ఏ-2 పరీక్షల సిలబస్ పూర్తి చేయటంపై తీవ్ర ప్రభావం చూపి అనుకున్న విధంగా సిలబస్ పూర్తిచేసే పరిస్థితులు లేవన్నారు. కనుక ఎఫ్ఏ-2 పరీక్షల నిర్వహ ణకు తగిన సమయం ఇవ్వాలని కోరారు. అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలు పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, 12వ పీఆర్సీ కమీషన్ చైర్మన్ తక్షణమే నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటిం చేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మాదిరి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57ను తక్షణమే అమలు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యా యు లకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నూతనంగా భర్తీ చేయ బోతున్న డీఎస్సీ నియామకాలకు సెల్కషన్ లిస్ట్‌ను ప్రకటించిన తర్వాతే డీఎస్సీ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై.శ్యాంబాబు, యు.మహంకాళరావు పాల్గొన్నారు.

సిపిఎస్, జిపిఎస్‌లను రద్దు చేయాలి



విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : సిపిఎస్, జిపిఎస్ లను రద్దు చేయాలని.. లేకుంటే ఉద్యోగులు బలిదానాలకు గురికాక తప్ప దని గుంటూరు జిల్లా ఐక్యవేదిక చైర్మన్ సయ్యద్ చాంద్ బాషా ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. 2024, సెప్టెంబర్ 1 నుంచి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గుదిబం దగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని గత ప్రభుత్వాన్ని అడగగా ఆ ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని తీసుకొచ్చి మరొక గుదిబండను మెడకు చుట్టి నట్టు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అంకమ్మ నగర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాంద్ భాష మాట్లా డుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాస్వామ్యంలో ప్రజలకు దాదాపుగా 40 సంవత్సరాలు సేవ చేస్తే పెన్షన్ లేకుండా సిపిఎస్ విధానాన్ని తీసుకురావటాన్ని జిల్లా ఐక్యవేదిక చైర్మన్ తప్పు పట్టారు. ప్రభుత్వం సిపిఎస్ , జిపిఎస్‌పై పునరా లోచన చేసి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మేలు కలిగే విధంగా ఓపిఎస్ విధానాన్ని తక్షణమే ప్రవేశపె ట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యోగులు ఆత్మ బలిదానానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వర రావు, నగరశాఖ సహాయ అధ్యక్షులు కోటేశ్వరరావు, శాఖ ఆర్గనైజింగ్ కార్య దర్శి పెద రత్తయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, జిల్లా కార్యదర్శి సుమిత్రాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు పద్మజ, ఆలీసు, షబానా పాల్గొన్నారు.

ఓట్ల చోరీపై నిగ్గు తేల్చాలి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య

విశాలాంధ్ర - తాడేపల్లి : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఓటు చోరీపై నిగ్గు తేల్చా లని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో) బుర్రముక్కు సర్వారెడ్డి 11వ వర్ధంతి సభ సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్ష తన జరిగింది. ముందుగా సర్వారెడ్డి చిత్రపటా నికి సీపీఐ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా చిన్ని తిరుప తయ్య మాట్లా డుతూ ఓటు చోరీ చేయ డం అనేది రాజ్యాంగాన్ని ఖుని చేయడమేనని అన్నారు. దేశంలో జరుగుతున్నటువంటి ఓటు చోరీ వ్యవహారంలో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్లు బిగిస్తూ సామాన్య ప్రజలపై పెనుభారాలు మోపుతున్నారని మండిపడ్డారు. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ మూడు వేల ఇళ్ల పట్టాలు ఇచ్చారని మిగతా వారిని కూడా గుర్తించి తక్షణమే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్య దర్శి కంచర్ల కాశయ్య మాట్లా డుతూ అదానీ కోసం స్మార్ట్‌మీటర్లు పెడుతూ ఇష్టం వచ్చిన విధంగా బిల్లులు వేస్తున్నారని మండ పడ్డారు. ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు పెంచ బోమన్న హామీని కూటమి ప్రభుత్వం విస్మరించిం దని అన్నారు. సర్వారెడ్డి ఆశయాలతో భవిష్యత్ పోరాటాలకు పునరంకితమవ్వాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మంగళగిరి మం డల కార్యదర్శి జాలాది జాన్ బాబు, తాడేపల్లి సహా య కార్యదర్శి ముసునూర్ సుహాస్, సీనియర్ నాయకులు మానికొండ దాంగే, మున గాల రామా రావు, షేక్ బాషా, షేక్ కాశీం, శీలంశ్యామ్, ప్రసాద్, అలీ, చిన్నా,రాజు,దుర్గారావు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై ఎమ్మెల్యే నరేంద్రకు సీపీఐ నాయకుల వినతి

విశాలాంధ్ర-పెదకాకాని : సీపీఐ ఆధ్వర్యంలో పెదకాకానిలో సోమవారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర కుమార్‌ను కలిసి పెదకా కానిలోని రక్షిత మంచినీటి స్టోరేజ్ ట్యాంకు కట్ట తెగుట గురించి, పథకం అమలు అవుతున్న తీరుని నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్య నారాయణ, నాయకులు కొల్లి రంగారెడ్డిలు మాట్లా డుతూ ఈ నెల 12వ తేదీన పెదకాకానిలో కురిసిన వర్షం వల్ల రక్షిత మంచినీటి పథకం వాటర్ స్టోరేజ్ ట్యాంకు కట్ట తెగి, పక్కనే ఉన్న మురుగు చెరువు లోని నీరు వాటర్ స్టోరేజీలో కలవటం వలన నీరు కలుషితమయ్యాయని అన్నారు. ఈ నెల 13వ తేదీ



నుంచి రోజు మార్చి రోజు గ్రామ ప్రజలకు నీటిని విడుదల చేస్తూ ఉన్నారన్నారు. రెండు రోజు లకు ఒకసారి వదిలే నీరు వదిలినప్పటికీ ప్రతి ఇంటిలోని పంపులో చుక్క వాటర్ కూడా రాకపో వటం వలన పెదకాకానిలోని ప్రజలు ఇళ్ల ప్రక్కన ఉన్న బోర్లు వేయించుకున్న వారి ఇళ్లకు వెళ్లి బ్రతిమిలాడుకొని నీరు పట్టుకోవాల్సిన పరిస్థితి నెల కొందని తెలియజేశారు. శాసనసభ్యులు మాట్లా డుతూ చెరువు మరమ్మతులు చేపట్టుటకు ప్రణాళిక సిద్ధం చేశామని మురుగు చెరువులోనికి మురుగు నీరు రాకుండా ఉండేందుకు చిన్న కాలువను తవ్వించుటకు కూడా ప్రణాళికలు సిద్ధం చేశామని పాత పద్ధతిలో త్వరలో గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటిని అందించనున్నట్టు తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, జగన్నాథం, విఠల్ రెడ్డి, సిహెచ్ విజయ లక్ష్మి, ఆర్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ధ్వని కాలుష్యంపై ప్రత్యేక చట్టం తేవాలి

- జనచైతన్య వేదిక చర్చా గోష్టిలో వక్తల డిమాండ్

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : తమిళనాడు ప్రభుత్వం ధ్వని కాలుష్యాన్ని నివా రించడానికి ఇటీవల తీసుకొచ్చిన ప్రత్యేక చట్టం మాదిరిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తక్షణమే ధ్వని కాలుష్యాన్ని నివారిం చేందుకు చట్టం రూపొందించి అమలు చేయాలని, మతా లకు అతీతంగా అన్ని ప్రార్థనా మందిరాలలో మైకులు 55 డిసిబు ల్స్‌కు మించకుండా వినియో గించాలని, డిజె సౌండ్స్‌ను కూడా అతి తక్కువ స్థాయిలో వినియో గించాలని జన చైతన్య వేదిక నిర్వహించిన చర్చా గోష్టిలో వక్తలు అభిప్రాయ పడ్డారు. గుంటూరు లోని జనచైతన్య వేదిక హాలులో 'ధ్వని కాలుష్యం నివార ణ'పై జరిగిన రౌండ్ టేబుల్ సమా వేశానికి ముఖ్య అతిథు లుగా ప్రముఖ ఇఎన్టి స్పెషలిస్ట్, సిద్ధార్థ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మాజీ ప్రిన్సి పాల్ డాక్టర్ పి.ఎస్.ఎన్ మూర్తి, ఇండియన్ మెడి కల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్ల పాటి నందకిషోర్ పాల్గొన్నారు. డాక్టర్ పి.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ధ్వని కాలుష్యంపై తెచ్చిన చట్టంలో తగిన మార్పులు చేసి అన్ని రాష్ట్ర ప్రభు త్వాలు కఠినంగా అమలు చేయాలని కోరారు. మహా రాష్ట్రలో నగర కమిషనర్ చొరవ తీసుకుని ధూలే పట్టణంలో డీజెల వినియోగాన్ని సంపూ ర్ణంగా నిషేధించి అమలు చేశారని, రాజకీయ పార్టీలు, అధికార యంత్రాంగం దృఢమైన సం కల్పంతో కృషి చేసి దేశమంతా దీనిని ఆద ర్శం గా తీసుకుని ధ్వని కాలుష్య నివార ణకు నడుం బిగించాలన్నారు. విజయవాడ నగరం లోని ట్రాఫిక్ సిబ్బందిలో 30 శాతంపైగా వినికిడి సమ స్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్ల పాటి నందకిషోర్ మాట్లాడుతూ ధ్వని తీవ్రతతో బిపి, ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి లాంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నా యని అన్నారు. విద్యార్థు లకు, ప్రజలకు శబ్దాల స్థాయిల గురించి సం పూర్ణంగా అవగాహన కలిగించి చైతన్య పర చాలని కోరారు. ఆ దిశగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పౌర సంస్థ లతో కలిసి కృషి చేస్తూ ప్రభు త్వాలపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లా డుతూ ప్రపం చంలో ఫిన్లాండ్, ఐస్ లాండ్, నార్వే, స్వీడన్ లాంటి దేశాలలో ధ్వని కాలుష్యం అతి తక్కువగా ఉంటుందని, ప్రజల చైతన్యమే ప్రధాన కారణమన్నారు. తమిళనాడు చట్టం మాదిరి గా ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావాలని కోరారు. ప్రముఖ వైద్యులు, సర్వీస్ హెల్త్ ఆర్గనై జేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సేవ కుమార్ మాట్లాడుతూ నేల శబ్ద తరంగాలను గ్రహిస్తుందని, నేడు నగరాల్లో మట్టి అనేది కనప డకుండా కాంక్రీట్ మాయ మవడం వలన ధ్వని కాలుష్యం పెరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమం లో అవధానుల హరి, డాక్టర్ దుర్గాప్రసాద్, ఎవి పటేల్, ధనుంజయ రెడ్డి, సూరం నారాయణరెడ్డి, టి.వి సాయిరాం, చావా శివాజీ, సదాశివరావు, ఉగ్గం సాంబశివరావు పాల్గొన్నారు.

ఉచిత బస్సులతో మహిళలకు ఆర్థిక చేయూత: హోంమంత్రి అనిత

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : స్త్రీ శక్తిని చాటేలా మహి ళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మహిళా శక్తిని చాటి చెప్పారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో స్త్రీ శక్తి సభ సోమవారం విజయవంతంగా జరి గింది. సభకు ముఖ్య అతిథులుగా హోం మంత్రి అనితతో పాటు పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, గుం టూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, టీటీడీ సభ్యులు జంగా కృష్ణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకురాలు నన్నపనేని రాజకుమారి నియోజకవర్గ పరిశీ లకులు కల్లం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే యరప తినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో హోం మంత్రి అనిత మాట్లా డుతూ గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా నిలబెట్టేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రం లో మహిళలను శక్తిమంతులుగా నిలిపేందుకు సిఎం చంద్ర బాబు సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో మహిళలకు జరిగిన అన్యాయా నికి బదులుగా ఓట్ల రూపంలో జగన్‌కు మహిళలు బుద్ధి చెప్పారన్నారు. ఉచిత బస్సు వల్ల ఉపాధి కోసం వెళ్లే చిరు ఉద్యోగులకు, గ్రామీణ ప్రాంత మహిళలకు ఎంతో ఆర్థిక తోడ్పాటుగా వుందని అనిత పేర్కొన్నారు.. రాష్ట్రంలో అథో గతి పాలైన విద్యుత్తు వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూట మి ప్రభుత్వం పని చేస్తుందని ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. స్వర్గీయ ఎన్.టి.ఆర్, అధినేత చంద్ర బాబు, యువనేత లోకేష్‌తో కలిపి మూడు తరాలతో పని చేయడంతనఅదృష్టమని ఎమ్మెల్యే యరపతినేని పేర్కొన్నారు.

గ్రామీణాభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సహమే లక్ష్యం

విశాలాంధ్ర – విజయవాడ స్పోర్ట్స్ : వికసిత్ పంచాయతీలో భాగంగా ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెట్ క్రీడాకారులకు వారి ప్రతిభ చూపించుకునే అవకాశం కలిగింది. సమగ్ర గ్రామీణాభివృద్ధితో పాటు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించటమే లక్ష్యంగా కేశినేని ఫౌండేషన్ కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో జరగనుంది. ఈ ఫైనల్ మ్యాచ్ లో 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ వర్సెస్ కింగ్ ఆఫ్ బోదవాడ జమ్మవరం యూత్ జట్లు తలపడ్డాయి. ఈ ఫైనల్ మ్యాచ్ లో ఆరు వికెట్ల తేడాతో కింగ్స్ ఆఫ్ బోధవాడ జమ్మవరం యూత్ టీమ్ పై 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ గెలిచింది. ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ కి దిగిన కింగ్స్ ఆఫ్ బోధవాడ జమ్మవరం యూత్ 10 ఓవర్ల లో 6 వికెట్ల నష్టానికి 71 పరుగులు చేశారు. అనంతరం 72 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ 9.3 ఓవర్లకి 4 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ఈ టోర్నమెంట్ విజేతగా నిలిచిన 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ కి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ విన్నర్ ట్రోఫీతో పాటు రూ.10,116ల నగదు పురస్కారం అందజేశారు. రన్నర్ జట్టు కింగ్స్ ఆఫ్ బోధవాడ జమ్మవరం యూత్ కి ట్రోఫి తో పాటు రూ.7,116ల నగదు పురస్కారం అందజేశారు. ఇక 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ కి చెందిన రవికాంత్ కి ఆ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్, కింగ్స్ ఆఫ్ బోధవాడ టీమ్ కి చెందిన రవితేజ కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్, అదే టీమ్ కి చెందిన విజయ్ కి బెస్ట్ బౌలర్ అవార్డ్ లభించింది. వీరికి షీల్డ్ తో పాటు వెయ్యి రూపాయలు నగదు పురస్కారం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఆడిన 20 క్రికెట్ జట్లకు కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ ఒక్కొక్క టీమ్ కి ఒక క్రికెట్ కిట్ అందించారు. అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో ఆడిన క్రికెట్ టీమ్స్ కి అభినందనలు తెలిపారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా అందించిన క్రికెట్ కిట్స్ తో మరింతగా మరింత ప్రాక్టీస్ చేసి విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కావటం ఎన్టీఆర్ జిల్లా ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడాంధ్రప్రదేశ్ స్ఫూర్తితో ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలో ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లా తో పాటు విజయవాడ రూరల్ మండలాల్లోని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విజయవాడ ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేశారని, ఈ అవకాశాన్ని క్రీడాకారులు అందిపుచ్చుకుని వారి కెరియర్లో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో కేశినేని ఫౌండేషన్ ద్వారా వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించటం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆడేందుకు 20 టీమ్ లు నమోదు చేసుకున్నాయన్నారు. ఈ టోర్నమెంట్ కు సహకరించిన ఎమ్మెల్యే సౌమ్య కి కృతజ్ఞతలు తెలిపారు. కేశినేని ఫౌండేషన్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అండగా వుంటుందని, రాబోయే దసరా ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ నెల నుంచి విజయవాడ ప్రీమియర్ లీగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విపిఎల్ నుంచి ఏపిఎల్..ఏపిఎల్ నుంచి ఐపిఎల్ కు రాష్ట్రం నుంచి పంపించేందుకు ఏసిఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ కుంద్రుకుంట శ్రీనివాసరావు, ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్ జి.వి.నరసింహారావు, సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయియాదవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బేతపూడి జయరాజ్,నందిగామ నియోజకవర్గ పంచాయతీ చాంపియన్స్ సునీల్, సురేష్, ప్రదీప్, రాము, హనుమంతురావు, శ్రీను,జగ్గయ్యపేట పంచాయతీ ఛాంపియన్స్ తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజకీయ రంగులు పులుముకున్న రైస్ వ్యాన్

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి రేషన్ బియ్యం సరఫరా చేయడానికి గత ప్రభుత్వం వాహనాలను కొనుగోలు చేసి 90 శాతం సబ్సిడీతో లైసెన్సు కలిగిన ఔత్సాహికులకు వాహనాలను ఇచ్చిన సంగతి విదితమే. ప్రభుత్వం మారిన తర్వాత ప్రభుత్వ విధానాలలో భాగంగా ఇంటింటికి బియ్యం సరఫరా నిలిపివేసి ఎవరి పేరున ఉన్న వాహనాలను వారే వినియోగించుకునే వెసులుబాటు కల్పించింది. గత మూడు నెలలుగా ఈ వాహనం కనిపించడం లేదని వాహన యజమాని పోలీసులకు, రెవెన్యూ అధికారులకు, మున్సిపల్ అధికారులకు మరియు సివిల్ సప్లయ్ అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు వాకబు చేసిన మేరకు రాళ్ళకొట్టు రాము అధీనంలో ఉందని తెలుసుకుని సివిల్ సప్లయ్ అధికారులు అయనను అడుగగా నాకు తెలియదని మంత్రిని సంప్రదించండని చెప్పినట్లు సమాచారం. అంత దూరం వెళ్లలేని అధికారులు ఏదోలా సరిచేద్దామని నచ్చజెప్పుకుంటూ వచ్చారు. ఆదివారం మిస్సింగ్ వాహనాన్ని గుర్తించిన యజమాని వాహనాన్ని వెంబడించగా వాహనాన్ని గుర్తించ కుండా నెంబరు ప్లేటు తొలగించి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన పశువుల బందుల దొడ్డిలో ఉన్న పశువుల కొరకు మేత పనికిరాని కూరగాయలు తరలించడానికి వినియోగిస్తున్నట్లు కనుగొన్నారు. ఈ విషయమై మార్కెట్ యార్డులోని అసిస్టెంట్ కమిషనర్ ను వివరణ కోరగా నాకు ఏమి తెలియదని, పశువుల మేత తరలించడానికి మునిసిపాలిటీ వారి ద్వారా గొర్రెపాటి గోపీచంద్ ఈ వాహనాన్ని మాకు ఏర్పాటు చేశారని, ఏదైనా అభ్యంతరాలు ఉంటే మీరు వారిని అడగండి అప్పటివరకు వాహనం మీకు అప్పగించడం కుదరదని అనడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించాడు. వైసీపీ నాయకులకు అడ్డంగా దొరికిపోయిన అధికార పార్టీ నాయకులు ...దొంగిలించబడిన వాహనానికి ఉన్న నెంబరు ప్లేటు తొలగించి అధికార పార్టీ నాయకులు వాహన యజమానికి తెలియకుండా కాంట్రాక్టుకు పెట్టి వినియోగించడంపై అధికార పార్టీ నాయకులను తూర్పారబోస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వాహనాన్ని స్టేషనుకు తరలించారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా గూడవల్లి

విశాలాంధ్ర- పెడన : జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గూడవల్లి కృష్ణార్జున రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు అమరావతి బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ చేతుల మీదుగా కృష్ణార్జునరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం కృష్ణార్జునరావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిసి సంక్షేమ సంఘం ఈ బాధ్యత నాకు అప్పగించినందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి సంఘాన్ని బలోపేతం చేసి సంఘం అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. అనంతరం కృష్ణార్జునరావుకి పలువురు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో కొంతమందికి నియామక పత్రాలు అందించారని చెబుతూ కొన్ని పదవులు కూడా మార్పుడం జరిగిందని పేర్కొన్నారు. వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శిగా కాలేపు. సూరిబాబు, జిల్లా కార్యనిర్వాణ కార్యదర్శిగా వేముల ప్రసాద్, పెడన నియోజకవర్గ అధ్యక్షునిగా వీరంకి శ్రీనివాసరావు, కార్యదర్శిగా పరసా. అమలేశ్వరరావు, పెడన మండల అధ్యక్షునిగా మట్టా. వెంకటేశ్వరరావు, గూడూరు మండల అధ్యక్షుడిగా సిరివెళ్ల శ్రీనివాసరావు, నియామక పత్రాలు కృష్ణయ్య చేతుల మీదగా అందుకున్నారన్నారు . అంతేగాక త్వరలో పట్టణంలో బీసీ సంక్షేమ సంఘ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేస్తామని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ నియోజకవర్గ బీసీ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర – బంటుమిల్లి : పోషకపదార్థాలు కలిగిన ఆహారాన్ని భుజించి ఆరోగ్యవంతంగా ఉండాలని బంటు మిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అన్నారు. సోమవారం బంటు మిల్లి గ్రామంలోని బూరగడ్డ నిరంజనరావు కాలనీలో కోర్టు ఏరియా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింత లకు పోషకపదార్థాల వల్ల కలుగు ప్రయోజనాల గురించి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అవగాహన కల్పించారు. మునగాకులో ఐరన్, క్యాల్షియమం ఎక్కువ శాతం ఉంటాయని దీనిని మనం ఆహారంలో తీసుకోవ డంవల్ల శరీరం మృదువుగా ఉంటుందన్నారు. మనం ఆహారంలో ఎక్కువ శాతం ఆకుకూరలను తీసుకోవడంవల్ల ఎటువంటి అనారోగ్యాలకు గురికారన్నారు. గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పోషకవిలువలు కలిగిన ఆహారపదార్థాలను ఉచితంగా అందజేస్తుందని ,వాటిని క్రమం తప్పకుండ ఆహారంగా సేవిస్తే మంచి ఆరోగ్యాంగా ఉంటారన్నారు. ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చన్నారు.పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల ఎటువంటి అనారోగ్యాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు కె రాణి, బిపి రాజమ్మ, కె కుమారి పాల్గొన్నారు.

అర్హులకు పెన్షన్లు : రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర, ఉయ్యూరు : ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ అనేక వార్డులలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు.ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, గత జగన్ పాలనలో వైసీపీ నాయకులు అవినీతికి పాల్పడి అర్హులైన వారిని తొలగించి అనర్హులైన వారికి పెన్షన్లు ఇచ్చారని అటువంటి వారిని గుర్తించి వాటిని తొలగించి అర్హులైన కొత్తవారికి పెన్షన్ మంజూరు చేస్తామని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంపాన పూర్ణ చంద్రరావు, జంపన శ్రీనివాస్, సయ్యద్ అజ్మతుల్లా, రాజులపాటి ఫణి , బూరెల నరేష్,పుట్టి చంటి, నరసిం హారావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్షులు మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యన్నారాయణ పాల్గొని ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా గోపు సత్యన్నారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం వృద్ధులు, వికలాంగులు, విధవలు మరియు పేదవర్గాలకు ఆశీర్వాదం గా మారిందని, ప్రతి నెల 1న పింఛన్లు లబ్ధిదారులకు నేరుగా ఇంటింటికి వెళ్లి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, సీత,రాము, దేవి, బ్రహ్మయ్య, తిరుమలశెట్టి పిచ్చయ్య, పెదసింగు నరసింహారావు, కొక్కిలిగడ్డ గోవింద రాజులు, గోక విజయకుమార్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర, ఉయ్యూరు : మానవజాతి మనకొడుకు పర్యావరణ పరిరక్షణకు వాతావరణ సమతుల్యానికి మొక్కలు పెంచడం తప్పనిసరిగా భావించాలని ఎన్జీవో మిలియన్ మైన్స్ కార్పొరేట్ ట్రైనర్ సైకాలజీ కౌన్సిలర్ డాక్టర్ దేవికరాణి అన్నారు. మిషన్ హరిత ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా స్థానిక ఏజీ అండ్ ఏజీ కళాశాలలో సోమవారం ఔషధ మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 108 రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలను కళాశాలకు అందించడం జరిగిందని వీటి పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ జరగడమే కాకుండా వాటి ద్వారా వచ్చే ఫలసాయంతో ఆర్థిక పరిపుష్టత సాధించవచ్చని ఈ విషయాన్ని గమనించి విద్యార్థులు తమ తమ ప్రాంతాల్లో ఔషధ మొక్కలు నాటాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివనాథ్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్నది ప్రభుత్వ ధ్యేయమని అందుకోసం తయారు చేసిన మిషన్లు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బిజెపి వినయ్ కుమార్ పలువురు కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మొరాయించిన సర్వర్లు

విశాలాంధ్ర, కూచిపూడి : ఒకవైపు వర్షం... మరొకవైపు మొరాయించినసర్వర్లు నడుమ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమం తొలిరోజు సోమవారం సుమారు గంటన్నర పాటు నిలిచిపోయింది. ఆదిలోనే ఉదయం సర్వర్లు మొరాయించడంతో అటు లబ్ధిదారులు ఇటు పంపిణీదారులు ఇబ్బందులపాలైనారు. అలాగే వేకువజాము నుంచి కురిసిన వర్షం దీనికి తోడవడంతో పెన్షన్ పంపిణీ నిలిచింది. తిరిగి ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంనుంచి సర్వర్ పనిచేయటంతో పంపిణీ చేశారు. మొవ్వ మండలంలోని 16 సచివాలయాలలో మంజూరైన 8457 పెన్షన్లకు 7702 పంపిణీ జరిగాయి. ఈ సందర్భంగా మండలంలో 92.5శాతం పెన్షన్లు పంపిణీ జరిగినట్లు సచివాలయ సిబ్బంది సమాచారం. పెన్షన్ పంపిణీలో ప్రభుత్వ సిబ్బందితోపాటు ఆయా గ్రామాల తెలుగుదేశం జనసేన నాయకులు పాల్గొని పర్యవేక్షించారు.